Reg No. 1118. విడిపత్రిక ఒక అణా.

ఆంధ్రపత్రిక

316232

Founder ; K. NAGESWARA ROW

VOL 31· THE ANDHRA PATRIKA MADRAS, WEDNESDAY, 17-1-1945 No, 255

మరణసుంకాల బిల్లు

కాశ్మీర దివానుగారిచే తయారుచేయిస్తారు

(స్వకీయవిలేఖరి)

బొంబాయి, జనవరి 15: కాశ్మీర సంస్థాన దివాను అగు సర్ బి. యన్. రావుగారిని మరణసుంకాల బిల్లు తయారు చేయవలసినదిగా (ఆస్తి సంక్రమణ సుంకముల చిత్తుచట్టమును తయారుచేయవలసినదిగా) యిండియా గవర్నమెంటు కోరినయెడ, అందుకై వారి సేవాసహాయమును తమకు ఇప్పించవలసినదిగా, కాశ్మీర సంస్థానమును ఇండియా గవర్నమెంటు కోరినదరియు ఢిల్లీ వార్తలనుబట్టి తెలియుచున్నది. ఈ మరణసుంకముల రెవిన్యూ ఆయా రాష్ట్రీయప్రభుత్వాలకే యివ్వబడును. అటుపిమ్మట 1935 సం॥ ఇండియా ఆక్టులో కేంద్రప్రభుత్వం కాపాడదగిన వ్యవహార విషయముల జాబితాను పార్లమెంటుసభవారు సవరణ చేస్తారు. ఈ సవరణ మూలంగా మరణసుంకములను విధించి వసూలుచేసే అధికారమును ఇండియా గవర్నమెంటువారే పొందగలరు.

మరణసుంకాల చిత్తుచట్టం తయారవుతోంది

న్యూఢిల్లీ, జనవరి 15: మరణసుంకాల బిల్లు ముసాయిదా కాశ్మీరం దివాను బి. యన్. రావుగారు పూర్తిచేస్తూఉన్నారు. ఈనెల చివరకి బొంబాయిలో హిందూ స్మృతి నిర్ణాయకసంఘం సమావేశం కానున్నది. కనుక ఆ సంఘాధ్యక్షులైన రావుగారు జనవరి 18 న బొంబాయి పోతారు.

"ఆదాయం అంతటిపై పన్ను వేయవచ్చు"

ఫెడరల్ కోర్టు తీర్పు

న్యూఢిల్లీ, జనవరి 15: ప్రపంచమంతటా వ్యాపారంసాగి చేకరం పెనీకి వచ్చే మొత్తం ఆదాయంపై ఆదాయపు పన్ను వసూలుచేయవచ్చునా చేయకూడదా అనే అంశాన్ని గురించి ఫెడరల్ కోర్టు సర్వించింది. మొత్తం ఆదాయంపై పన్ను వసూలుచేయడానికి శాసనసభలకు అధికారం వున్నదని వాలెస్ బ్రదర్స్ కంపెనీ విషయంలో బొంబాయి హైకోర్టు తీర్పుయిచ్చింది. వాలెస్ బ్రదర్స్ కంపెనీవారే ఈ కేసులో ఫెడరల్ కోర్టుకు అప్పీలు చేసుకున్నారు. బ్రిటిషు ఇండియాకు వెలుపల వచ్చే ఆదాయంపైకంటాక్టు కమిషనర్ పన్నువేయడానికి అధికారం లేదని వాలెస్ బ్రదర్సుకంపెనీవారి వాదన.

ఆదాయం అంతటిపై పన్నువేయవచ్చునని ఫెడరల్ కోర్టు తీర్పు చెప్పింది.

ప్రాతిపదిక విద్యా మహాసభ

వార్ధా, జనవరి 15: ప్రాతిపదికవిద్యా మహాసభ సమావేశం నేటితో ముగిసినది. ప్రాతిపదిక విద్యావిధానం అమలు జరపడానికి పూర్వము అనంతరము యెదుగవలసిన శిక్షణ విధానాన్నిగూర్చి యోజన విద్యాసమస్య గూర్చి తీర్మానాలు గావింపబడెను. మహాత్ముడు సూచించిన విధంగ పాఠ్యక్రమం తయారుచేయ ఉపసంఘాలు నియమింపబడినవి. మహాసభ అధ్యక్షులు మరికొంతమంది ప్రతినిధులు నేటిదినం వార్ధా వదిలిపోయారు.

గ్రామప్రచారకులకు శిక్షణ

వార్ధా, జనవరి 15: గ్రామోద్ధరణకు యువకులకు శిక్షణ గరుపు అధ్యాపకులను తయారుచేయు వార్ధాలో చరకాసంఘము వారు ఒక కళాశాలను స్థాపించుదమన్నారు. శిక్షణకాలం 6 నెలలు.

నేవాగ్రాం, జనవరి 14: కస్తూరీబాయ్ నిధి నేవకుల శిక్షణ శిబిరము ఫిబ్రవరి 22 తేదీనకో, 23 తేదీనకో నేవాగ్రాములో ప్రారంభింపబడును. ఆరువారముల పర్యంతము శిక్షణము గరపబడును. పాఠ్యక్రమము తయారుచేయబడినది. (అ. ప్రె)

దేశవాళీ నౌకావ్యాపారము

యుద్ధానంతరాభివృద్ధికి సూచనలు

న్యూఢిల్లీ, జనవరి 15: భారతదేశములో యుద్ధానంతరము దేశవాళీ నౌకా వ్యాపారాభివృద్ధికి కొన్నిసూచనలు గావింపబడుచున్నవి. వీటిలో దేశవాళీ నౌకలను నిర్మించు కర్మాగారముల నేర్పరుచుట, సాధారణనావలను ఆవిరిబలం, పెట్రోలు బలముతో నడుచు నావలుగా మార్చుట, దేశవాళీనౌకల ఖాళీ మందులసభ యేర్పాటు చేయుట ముఖ్యమైనవి. చేసేత పరిశ్రమవలె దేశవాళీ నావలుగూడ పొగియోడ పోటీకి తాళగలవని యిచ్చట వాదించుచున్నారు. యుద్ధసమయమున ఈ నావలు ప్రత్తి, ఆహారధాన్యములు మున్నగువానిని రవాణాచేయుటలో చాల తోడ్పడినవి. భారతదేశములో ఈదేశవాళీ నావలు, ఈ నావలు యిప్పటివలెనే కయ్యాలలోను, కాల్వలలోను నడుచు నా. బెంగాలు, కదియవాడు లేవులమధ్య సరుకులు చేరవేయుటకును, ఇటుకలు, సిమెంటుమున్నగు భారములను చేరవేయుటకును ఉపయోగపడును. ఇప్పటికు మూడు లోపములు కలవు. దేశవాళీ నావలు బలిష్ఠముగా నిర్మింపబడుట లేదు. కనుక నౌకా నిర్మాణ కార్ఖానాల నేర్పరుచుటవలనరము దేశవాళీ నావల యజమానులకు కట్టు దిట్టమైన సంఘములేదు. నావల ఖాళీమందులు సమృష్టి బేరమువల్ల కలుగు ప్రయోజనములను పొందవలసిన యెడల షిప్పింగు కౌన్సిలు వంటి సంస్థ యొకటి అవసరము. మూడవది సాధారణ దేశవాళీ నావలను ఆవిరిబలం, పెట్రోలు బలముతో నడుచు నావలుగా మార్చిన యెడల నావల యజమానులు పోటీకి నిలుచు అవకాశము కలుగును. నిరుపయోగమైన మిలిటరీ మోటారు కార్లు యింజనులను వీటిలో అమర్చిన యెడల ప్రయోజనము కలుగును. ఇట్టి యోజనలు కొన్ని అమర్చబడినవి అందుచేత మంచి ఫలితములు కలిగినది ఇట్టి ఇంజనులను సరఫరా చేసి ప్రభుత్వమువారు నావల యజమానులకు తోడ్పడి వీలగునని నూచించుచున్నారు

మహాత్మునితో ప్రొఫెసర్ కుమారప్ప సంభాషణ

వార్ధాగాంధి, జనవరి 15: ప్రొ॥ జె. సి. కుమారప్పగారు నేటి సాయంకాలము గాంధి మహాత్మునితో సంభాషించిరి. వైద్య పరీక్షకును, చికిత్సకును ఆయన రేపు బొంబాయిలో బయలుదేరి వెళ్లుచున్నారు.

ప్రొ॥ కుమారప్పగారి తమ్ముడు డా॥ భరతన్ కుమారప్ప నిన్న సిలోనీ చెరసాలనుండి విడుదల కాబడి నేడిచ్చటికి వచ్చిరి. రెండు సంవత్సరముల క్రితము అరెస్టు కాబడినప్పుడు డా॥ భరతన్ కుమారప్పగారు అ. భా. గ్రామ పరిశ్రమల సంఘ సహాయ కార్యదర్శిగా నుండిరి.

గుజరాత్ కిసాన్ నాయకుడగు శ్రీ ఇందులాల్ యాజ్ఞిక్ గారు గూడ యిచ్చటికి వచ్చిరి. (అ ప్రె)

మాజినో శ్రేణిలో తీవ్రయుద్ధం

ఆర్డిన్స్ పశ్చిమంగా శత్రుసేనల తిరోగమనం



లండన్, జనవరి 15: మాజినో శ్రేణిలో హోహెన్, రిట్టర్‌షాఫెన్ గ్రామాలచుట్టూ భయంకరమైన యుద్ధం సాగుచున్నదని హోజినో అరణ్యంలో అమెరికన్ సప్తమసైన్యంలో వున్న రాయిటర్ ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నారు. గడచిన 8 రోజులలో ఇక్కడ జర్మన్ సేనల ఉధృతం ఏమాత్రం తగ్గలేదు. శత్రుకవచ, కాల్బలదళాలు విశేషంగా నష్టపడి నప్పటికీ, శత్రువొత్తిడి తగ్గిపోలేదు. స్ట్రాస్‌బర్గ్‌కు ఉత్తరంగా 8 మైళ్లలో రైన్‌నదికిఒడ్డున జర్మనులు ఏర్పాట్లుచేసుకున్న స్థావరంలో మార్పేమీలేదు.

రైన్ - రోన్ కాల్వఒడ్డున స్ట్రాస్‌బర్గుకు దక్షిణంగా 11 మైళ్లలో వున్న జర్మన్ స్థానం కూడా మారలేదు.

సోలోఫెలెయిజ్ యుద్ధం

హులోఫెలెయిజ్‌పై మిత్రవిజృంభణ సాగుతున్నది. ఈ పట్టణం త్వరలోనే పతనం కాకతప్పదు. దీనికి రెండున్నర మైళ్ళు వాయవ్యంగా వున్న అచోఫీ మిత్రవశమైంది.

హులోఫెలెయిజ్‌కు అమెరికను సేనలు ప్రస్తుతం ఐదేవిధ ఫర్లాంగుల దూరంలో వున్నవి. గంటగంటకు ఈ పట్టణంపై మిత్రముట్టడి తీవ్రత ఎక్కువవుతున్నది.

అమెరికన్ ప్రధానసైన్యం ఈరోజు రాత్రి 8-9 గంటలమధ్య రెండు కొత్త దాడులకు ప్రారంభించిందని మాంట్‌గోమెరీ కార్యాలయంనుంచి రాయిటర్ ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు. ఈ రెండు దాడులు సంతృప్తికరంగానే సాగుతున్నవి. వీటిలో ఒకటి స్టావ్‌లాట్‌కు దక్షిణంగానూ, మరొకటి వీల్‌సాల్మ్‌కు ఈశాన్యంగానూ సాగుతున్నవి.

జర్మనీలో సరిహద్దుకు ఒకటిన్నర మైళ్ల దూరంలోవున్న సెన్నింగ్, బైస్ అనే రెండు పట్టణాలను (లక్జెంబర్గుకు ఆగ్నేయంగా వున్నవి) అమెరికన్ కాల్వాదళాలు ఆక్రమించినవని తృతీయసైన్యంలో వున్న రాయిటర్ ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు. ఆర్డిన్స్ రంగంలో కి చొచ్చుకుపోయిన అమెరికన్ టాంకులు నోవ్లీ పట్టణందాటి అరమైలు ముందుకు వెళ్లినవి. హులోఫెలెయిజ్‌కు నాల్గు మైళ్లు దక్షిణంగావున్న కంపోన్ పట్టణ సమీపంలో ఈ అమెరికన్ టాంకులు పోరు సాగిస్తున్నవి. హులోఫెలెయిజ్‌కు ఉత్తర వాయవ్య దిశలనుంచి కూడా ప్రమాదం ఏర్పడింది.

జర్మను ఉపసంహరణ

ఆర్డిన్స్ పశ్చిమరంగం నుంచి జర్మను సేనల ఉపసంహరణ కార్యక్రమం దాదాపు సమాప్తమైనట్లే నని పారిసునుంచి రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. మిగతా ప్రాంతంలో జర్మనుల ప్రతిఘటన గంటగంటకు ఎక్కువవుతున్నది. మిత్రదాడుల ఉగ్రత్వం కూడా విపరీతంగానే వున్నది.

ఆర్డిన్స్‌రంగ తూర్పుభాగం నుంచి జర్మనులు వెనుతగ్గినవారు గాని, టాంకులుగాని పెద్దపెట్టున ఉపసంహరణ జరుపుతున్నట్లు సూచన లేమీలేవు. ఏతే ఎలాగైనప్పటికి చివరకు పోరాడి తీరవలసిందేనని సంకల్పాన్ని ఫాన్ రుండ్‌స్టెడ్ కనబరుస్తున్నాడు. ఆర్డిన్స్ పశ్చిమదిశన జర్మనులకు 8 మైళ్ల పొడవు, నాల్గు మైళ్ల వెడల్పు గల మార్గం ఒకటి మిగిలివున్నది.

తిరోగమించు దలచినంతవరకు తిరోగమించి మార్గల్ ఫాన్‌రుండ్‌స్టెడ్ తిరిగి బ్రహ్మాండమైన ధోరణిలో విజృంభించడానికి వీలున్నది. ఐతే, మిత్రసేనలు ఆ ముట్టడిని ఎదుర్కొని శత్రువును సంహరించడానికి ఈప్రాంతం చాలా అనువైనది

స్టావ్‌లాట్, మాల్మెడీకు ఉత్తరంగా జర్మనుసేనలు పటుతరమైన ప్రతిఘటనను సాగిస్తున్నది. ఐనప్పటికి కొన్నిగ్రామాలు మిత్రవశం కాకపోలేదు.

బాస్టోన్‌కు వాయవ్యంగా గిర్హెనీ, జెర్టోన్ పట్టణాలు మిత్రవశమైనవి హోటెన్‌లో కొంతభాగం మిత్ర ఆక్రమణ కిందికి వచ్చివేసింది.

అమెరికన్ సప్తమసైన్యానికి చెందిన 60 మైళ్ల రంగంలో జర్మన్ విజృంభణ ప్రారంభమైన మొదటి 14 రోజులలోనూ 100 శత్రుటాంకులు ధ్వంసమైనవి; 10,000 మంది జర్మనులు బందీలైనారు. 4000 మంది నైట్‌బీలుగా చిక్కారు.

అహమ్మదాబాదు కాంగ్రెస్‌వారుల విడుదల

అహమ్మదాబాదు, జనవరి 15: డిటెన్యులలో నుండిన 7 గురు స్థానికకాంగ్రెస్ సేవకులు నేడు సబర్మతీ చెరసాలనుండి విడుదల కాబడిరి.

కాంగ్రెస్ సంస్థలో కమ్యూనిస్టులకు తావు

సరోజినీ నాయుడుగార్కి కాళేశ్వరరావుగారి జవాబు

కాంగ్రెసు నియమావళిలోట్టి కాంగ్రెసువారి సదస్సు ఎటువంటిదో సరోజినీదేవిగారు వివరించి చెప్పిన దానికి భిన్నంగా చెప్పేదేమీలేదని శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు ఇలా వ్రాస్తున్నారు:

అహింసామార్గాన పూర్ణస్వరాజ్యం సాధించాలనే కాంగ్రెసుఉద్దేశం ఉప్పుసత్యాగ్రహం 18 ఏళ్లు నిండినవారెవరైనప్పటికీ కాంగ్రెసు ప్రాథమిక సభ్యులైతే కావచ్చునుగాని కాంగ్రెసు ప్రతినిధిగానో మరేసంఘ సభ్యుడుగానో ఎన్నిక కావడానికి నిత్యఖద్దరుధారి కావలసినది హింసలో నమ్మకముండి, తమపనులు నెరవేర్చుకోడానికి హింసామార్గానవాయేవారు ప్రాథమిక సభ్యులుగా ఉండదగరు. కాంగ్రెసుపేరుతో ఊరేగుదామని వాళ్లు కాంగ్రెసు లక్ష్యానికి ఒప్పుకొని సంతకం చేసినాసరే వారిని ప్రాథమిక సభ్యులుకాకుండా కొట్టేయవచ్చు- ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘమూ, చాలా జిల్లా కాంగ్రెసు సంఘాలు అంతలో ఉన్నవి కనుక గాంధీగారి సలహాపని మేమేమో ప్రాథమిక సభ్యుల చేర్పుదు నిర్మాణ కార్యక్రమం మొదలైన సత్యాగ్రహం చేసుకుంటూ ఉందాం అనుకున్నాము. అంతలోలోపలి నేరకు ఈ కొత్త కాంగ్రెసు సమితులు ఎన్ని ఫ్లీల్లో ఉండి ఇలా చేస్తాయి.

కాంగ్రెసులక్ష్యాలకి అంటే సత్యాహింసలద్వారా పూర్ణస్వరాజ్య ప్రాప్తికి, కాంగ్రెసు బావుటాకు, కాంగ్రెసు కార్యవర్గతులకు కాంగ్రెసువారు ఎలాటి అరమరలూ లేక కట్టుపడి ఉండాలనిన్నీ కాంగ్రెసు విధానాలకు వ్యతిరిక్తంగా కాంగ్రెసువారు ఎలాగున్నూ ప్రవర్తించరాదనిన్నీ కూడా సరోజినీనాయుడుగారు చెప్పారు. సంతోషం-జస్టిస్ పార్టీ, హిందూమహాసభ, ముస్లిం లీగ్, రాయ్‌బృందమూకూడా కాంగ్రెసులో పలుపలే ఉన్నారు. విడిగా వాళ్లు నడుచుబంటున్నారు. కాంగ్రెసు వాళ్ళమని చెప్పుకోరు కనుక వాళ్లవిషయంలో ప్రజలకెలాటి అభ్యంతరాని లేదు. అయితే ఎర్రజెండా అటూ సాతబావుటా ఎగరేసుకుంటూ, బహిరంగంగా వెళ్లడిస్తేనేమి రహస్యంగా లాభిదుల్లో చెబితేనేమి ఎలాగైనప్పటికి కాంగ్రెసు కార్యవిధానాలకు ప్రతీ అంశంలోనూ ఘర్షణగా ప్రవర్తిస్తూ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియాకు యాంత్రంగా కట్టుబడినటువంటి కమ్యూనిస్టులు మనుకు తమ కార్యక్రమాలు నెరవేర్చుకోడానికని కాంగ్రెసు పేరుప్రతిష్ఠలు చూరగొంటూ ప్రజల్ని భ్రమపెట్టవలసిన ఉద్దేశంతో కాంగ్రెసులో ఉంటాం అంటున్నారు. ఇందుకనే కీళ్లని కాంగ్రెసు ఎసెంబ్లీల్లోనూ సమితుల్లోనూ ప్రవేశించకుండా ఆపట్టాము

కాంగ్రెసు జాతీయసంస్థ విశదభావాలకు కార్యపద్ధతులకు ఇందులో అవకాశం ఉండాలి, అని వీళ్ళు చెబుతారు. కాని నేను చెప్పేదేమంటే కాంగ్రెసు సర్కస్ కాదు మ్యూజియంకాదు కొన్ని కార్యపద్ధతులు పెట్టుకొని దేశ స్వరాజ్యంకోసం సదా పోరాడుతున్న రాజకీయసంస్థ కాంగ్రెసు. ఏ విధ్యుక్త, కట్టుబాటు అవసరమని సరోజినిదేవిగారు బోధించారో ఆ లక్షణాలు ఎలాగైనా అవసరం. ఇలాటివాళ్ళు ఎప్పటికి కాంగ్రెసులో లేకుండా తొలగించే సంగతి ఆభిలభారత, ఆంధ్ర స్టేట్ కాంగ్రెసు సంఘాలు మర్చి యథాప్రకారం ఏర్పాటు ఉన్నప్పుడు ఆలోచించి ఏకోన్నతమవుతుంది.

క్రియాత్మకమూ, ప్రశాంతమూ అయిన సాధనోపాయములవలన సంపూర్ణ స్వరాజ్యము సాధించుటయే కాంగ్రెసు లక్ష్యము-కాంగ్రెసు నియమావళి!

డిటెన్షను పొడిగింపు

మాజీమంత్రియగు మురార్జీ దేశాయిగారి యొక్కయు, ఇరాక్ 5 గురు స్థానిక కాంగ్రెసువారుల యొక్కయు డిటెన్షను కాలమును యింకొక 6 నెలలు పొడిగించుచు ఉత్తరువులు జారీచేసిరని తెలియుచున్నది. (అ. ప్రె.)

బ్రిటిష్‌వారిని సాధించాలి

అహమ్మదాబాదులో జిన్నా ఉపన్యాసం

అహమ్మదాబాదు, జనవరి 15: అహమ్మదాబాదులో విద్యార్థుల సభలో నేడు ముస్లింలీగు అధ్యక్షులైన మహమ్మదాలీ ఏ. జిన్నాగారు ఉపన్యసిస్తు యిలా అన్నారు: పాకిస్తాను ఉద్యమం మూలంగా బ్రిటిషు అధికారిని మనము లొంగదీయగలం.

పాకిస్తాను అనేది ప్రత్యేక మహమ్మదీయ రాజ్యంగ భారతదేశంలో ఏర్పడితేనే మమ్మట యిండియాకు యిరుసుపొరగునన్న ఇతరమహమ్మదీయ రాజ్యాలతో యీ పాకిస్తాను ఏకమై పోతుందనే మాట కేవలం అభూతకల్పన ఇది బ్రిటిషు ప్రభుత్వాన్ని సాధించడం కోసం ఏర్పడిన ఉద్యమం.

భారతదేశం అంతా నేటికోజున ఏకంగా ఒక్క రాజ్యంగా ఉంటున్నట్లయితే హిందువులును, మహమ్మదీయులు ఏకమైపోవుట ల్ల కాదు. బ్రిటిషువారు తమ మరఫిరంగులతో మనలనందరినీ ఒక్క ఏలుబడికింద బలాత్కారంగా ఉంచడంవల్లనే ఒక్కటిగా ఉన్నాము.

ఈ దేశంలో 10 కోట్ల మహమ్మదీయులకు 25 కోట్ల హిందువులకు సమాజసిద్ధమైన ప్రధాన విభిన్నలక్షణాలు ఉన్నాయి కనుక అటువంటి సందర్భంలో యీ రెండు జాతులవారున్నూ తమ తమ తాము ఇష్టపడి ఒక్క ప్రభుత్వము క్రింద ఉండడం అసంభవం. ఏజాతికి ఆజాతి ప్రత్యేక రాజ్యముగా ఏర్పడిఉండడమే సుసాధ్యమైన విషయం. ఏజాతిప్రజలు ఒక్కప్రభుత్వంక్రింద ఉన్నట్లయితే ఆప్రభుత్వముయెడల వారికి భక్తి విశ్వాసాలు ఉంటాయి. అందు భిన్నజాతులకు ఒక్కటే ప్రభుత్వం ఏర్పాటుచేస్తే ఆప్రభుత్వముయెడల ఆ రెండుజాతులకు భక్తి విశ్వాసాలు ఉండవు కనుక, భారతదేశానికి అంతటికి ఏక జాతీయప్రభుత్వం, కేంద్రీకరంగా ఏర్పడజాలదు.

పాకిస్తాను సిద్ధించడంకోసం మనము మన స్వస్వయము సమర్పించి పోరాడదలంచియున్నాము. ఆ మాటలలోఉన్న అంతరార్థం ఏమిటంటే, యావద్భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించడానికి మనము పోరాడ దలంచియున్నాము.

హిందువులతో జేరుమాడి బెట్టుచేసి అనేక ప్రత్యేక హక్కులను, ప్రత్యేక సౌకర్యములను మహమ్మదీయులు కొరవైసాధించడంకోసం ముస్లిం లీగువారు యీ పాకిస్తాను ఉద్యమాన్ని ప్రారంభించలేదు.

భారతదేశంలోని స్వదేశ సంస్థానాలు (రమారమి ఇండియాలో మూడోవంతు) ఇదివరకే బ్రిటిషు యిండియాతో సంబంధం లేకుండా విడిపోయియున్నవి. కనుక ఇక మిగిలియున్న బ్రిటిషు యిండియాలో మహమ్మదీయులు అధిక సంఖ్యాకులుగా ఉన్న ప్రాంతములనే ప్రత్యేకించి పాకిస్తాను రాజ్యంగా నిర్ణయించవలసియున్నది

మహమ్మదీయేతరులైన వారు కూడా చాలామంది ఇప్పుడు పాకిస్తాను సిద్ధాంతమును హర్షిస్తున్నారు.

రూథర్‌ఫర్డ్ ఆరోపణలు

శ్రీ కృష్ణసిన్హాగారి తీవ్రనిరసనం

పాట్నా, జనవరి 15: శ్రీహరి కాంగ్రెసు శాసనసభ్యులగోష్ఠి, కేరళలోనే కూడిన ప్రత్యేకసభ నేడు మాజీప్రధాని శ్రీ కృష్ణ సిన్హాగారి అధ్యక్షతన జరిగెను శ్రీ కృష్ణ సిన్హాగారు ఉపన్యసించుచూ కాంగ్రెసు సోషలిస్టుపార్టీవారు విధ్వంసకచర్యలకు గడంగినందు శ్రీహరి గవర్నరు జనరల్ థామస్ రూథర్‌ఫర్డు ఒక ఉపన్యాసములో పంజాబు మెయిలు బీభత్స ప్రస్తావన సందర్భమున గావించిన ఆరోపణలను తీవ్రముగా నిరసించిరి (రూథర్ ఫర్డుగారు చెప్పిన మాటలు చాలా అన్యాయముగా వున్నవి. ఆయన తన అభిప్రాయమును మార్చుకొనవలసి యున్నది. కాంగ్రెసు సోషలిస్టు పార్టీవారు భారత స్వాతంత్ర్య పోరాటమునకు తోడ్పడి). వారు గొప్ప భక్తులై యున్నారు తమ స్వజనముయొక్క ప్రాణముల తీయు బాధ్యతా విరహిత, అమానుష చర్యలకు యిట్టివారిని బాధ్యులనుగాచేయం దెతమాత్రమున పనికిరాదు, అని శ్రీ కృష్ణసిన్హాగారనిరి.

వరదలు, అంటువ్యాధులు మూలకముగా ప్రజలు ఆర్థికముగా దుర్భరదుస్థితియందుండుటచే ద్రవ్యం నిల్వచేయవలెనన ప్రబోధోద్యమమును తీవ్రతరప్రభుత్వమువారు వెంటనే మానివేయవలెనని సభవారు కోరి. (అ. ప్రె)

అమెరికాకు పసిఫిక్కు దీవులు కావాలి

ఫిలిప్పయినుదీవుల రక్షణకోసం

హాట్‌స్ప్రింగ్స్, జనవరి 15: అమెరికా సంయుక్తరాష్ట్రములలోని హాట్‌స్ప్రింగ్స్ పట్టణంలో సమావేశమైన పసిఫిక్కు రాజ్యాల సభలో అమెరికా ప్రభుత్వప్రతినిధి ఫిలిప్పయినుదీవుల సంరక్షణ విషయమై అమెరికా ప్రభుత్వము బాధ్యత వహించవలసి యున్నదనియు, ఫిలిప్పయిను దీవులను రక్షించుకోవం దాని సమీపంలోఉన్న కారోలైను దీవులుగాని, మారియానా దీవులుగాని, మార్షలు దీవులుగాని జపానువారి వశంలో ఉండకూడదనియు వాదించారు. ఈ సభలో మాట్లాడిన అమెరికాప్రతినిధి, అమెరికా ప్రభుత్వాధికారియైయున్నాడు ఈ పసిఫిక్కు దీవులను అమెరికా సంయుక్తరాష్ట్రముల ప్రభుత్వం వశపరచుకొనుటకు మిగిలిన రాజ్యాలుకూడా సమ్మతించవలసినదని అతడు సభలో కోరెను.

బల్గేరియా రాజు మరణవివరం

సోఫియా, జనవరి 14: 1943 ఆగస్టులో చనిపోయిన బల్గేరియారాజు బోరిస్ మరణానికి సంబంధించిన వివరాలు తెలియవచ్చాయి. బోరిస్, హిట్లర్ ప్రధాన కార్యాలయంనుంచి తిరిగి వస్తుండగా అతడు ప్రయాణిస్తున్న విమానంలో ప్రాణవాయువుకు అధికంగా ప్రసారంచేసి అతణ్ణి చంపేశారట. ఈ విషయాన్ని బోరిస్ తమ్ముడు సిల్. ఇప్పుడు జరుగుతున్న విచారణ సందర్భంలో బయటపెట్టాడు.

సైలీషియా దిశగా రష్యన్ విజృంభణ

కీల్స్ పట్టణం సోవియట్ వశం

మాస్కో, జనవరి 15: క్రాకో పరిసరాలలో బ్రహ్మాండమైన యుద్ధం చెలరేగుతున్నదని మాస్కోనుంచి రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. మార్షల్ కొనెవ్ అధ్వర్యంకింద పోరాడుతున్న టాంకులు, కాల్బలదళాలు ఆర్వికవడాం సైలీషియా దిశగా 50 మైళ్ల రంగంలో విజృంభిస్తున్నవి.

కోనెవ్ లక్ష్యాలు మూడు: ముట్టడించి కీల్స్‌పట్టణాన్ని పట్టుకోవడం; తద్వారా జర్మనీ రహదార్ల ప్రాంతంలో స్థావరాలను ఏర్పాటుచేసుకోవడం. రెండోలక్ష్యం క్రాకోను పట్టుకోవడం.

దక్షిణ పోలెండు ద్వారా విజృంభిస్తున్న కోవ్ సేనలు జర్మనీ సరిహద్దుకు 65 మైళ్ల దూరంలో మాత్రం ఉన్నవి.

కీల్స్‌పట్టణ పతనం

మార్షల్ కొనెవ్ అధ్వర్యంక్రింద పోరాడుతున్న ప్రథమ యుక్రేనియన్ సేనలు పోలిషు పట్టణం కీల్స్‌ని పట్టుకున్నవని మార్షల్ స్టాలిన్ ప్రకటిస్తున్నాడు. ఇది అనేక రహదార్లకు కూడలి శత్రు రక్షణస్థానం. దీంతోపాటు మొత్తం 400 జనపదాలు రమ్యమలకు వశపడినవి.

ఈపట్టణం జర్మనీ సరిహద్దుకు, విస్తులానదికిమధ్య వున్నది క్రాకోను ఈశాన్యంగా 60 మైళ్లలోనూ, సైలీషియాలోని బ్రెస్లు, ఇనుం, ఆయుధ ఉత్పత్తి కేంద్రాలకు 85 మైళ్ల దూరంలోనూ కీల్స్ ఉనికి.

వార్సాకు దక్షిణంగావున్న జర్మన్ రక్షణశ్రేణిలో మార్షల్ కోనెవ్ సేనలు ఇప్పటికే గండి కొట్టినవి. ఇక్కడి జర్మన్ శ్రేణి అంతా వార్సావరకు తిరోగమించవలసి వస్తుంది. కోనెవ్ సేనలకు ఇప్పటివరకు చేకూరిన విజయాలు ప్రధానమైనవే నని మాస్కోలోని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

రమ్యమలు ఇప్పటున్న సాగిస్తున్న బ్రహ్మాండమైన విజృంభణల పూర్తి సఫలం పం ఇంకా గోప్యపడలేదు. రమ్యములు ఇంకా త్వరలో మరియంకరమైన దెబ్బలు తీయవచ్చు.

సోవియట్ జర్మన్ టాంకులు ఇంగుకు సంధ్ధ పడుకున్నవి. జర్మనులు రమ్మిజ్వుబాలను ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి ఆదరాబాదరా మారుస్తున్నారు. విస్తులానగర సంకేతాధికారి ఏర్పడ్డ ప్రజ్వలించి ది.

ఇండియా తరఫున బ్రిటన్ అప్పుచేయాలి

డాక్టర్ లోకనాథన్‌గారి అభిప్రాయం

హాట్‌స్ప్రింగ్స్, జనవరి 15: అమెరికాలో భారతదేశం సరకారి వ్యాపారం చేయడానికి గల చిక్కులను వివరించిన మీదట ఇండియాతరఫున బ్రిటన్ అమెరికాలో సరకులు (అప్పుపై కొనాలనీ, ఆ సరుకును ఇండియాకు బదలాయింపునేసి స్టెర్లింగ్ నిలవలలో నుంచి ఆ మొత్తాన్ని బ్రిటను అమెరికాకు చెల్లించాలనీ పసిఫిక్ రిలేషన్స్ సభకు భారత ప్రతినిధిగా వచ్చిన డా॥ లోకనాథంగారు చెప్పారు. యుద్ధం ముగియగానే స్టెర్లింగ్ నిలవల నిచ్చివేయగల స్థితిలో బ్రిటను ఉండదు. అంచేతనే అమెరికాతో అప్పు భారతదేశానికి లాభకరం అని లోకనాథంగారి అభిప్రాయం. ఇలా జరిగితే ఇండియాలో ప్రభుత్వాన్ని పూర్తిగా రద్దుచేసి పోతుందనీ, త్వరలో అమెరికాలో సమావేశ కానున్న అంతర్జాతీయ వాణిజ్యసభలో ఈ "ఇండియాలో ప్రభుత్వాన్ని" విధానానికి ఆధ్యాయకం జరుగునని వీరు ఆశించుచున్నారు.

సంతానం తప్పక కలుగును

మందు ఖరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం జరిగిన తర్వాత చాలాకాలంవరకు బిడ్డలు కలుగని స్త్రీలు మా మందును వరసగా యేడు రాత్రులు పుచ్చుకొన్న సంతానవతు లగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్"వాడవలెను. 8వ రాత్రిమండి నియమం అక్కరలేదు. ఆమె గర్భవతియగును. ఈ మందు చాలమంది స్త్రీలకు సంతానభిక్షపెట్టింది.

ఒక "ప్రెగ్నాల్"సీసాలో 7మోతాదులుండును.
వెల రు. 2/8/- పోస్టేజి రు. 0-9-0 వేరు.

ఆర్డర్లను యీదిగువ అడ్రసుకు పంపుకోండి:—
లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,
సి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ. 1 (2-30)
LADY DOCTOR, ZENANA DAWA KHANA,
C D T. Post Box 34 DELHI.

గంటల పంచాంగం

తారణ సం॥ మాఘ శు॥ తృతీయ
1945 సం॥ జనవరి 17 బుధవారం
సూ॥ రృ ఉ 7-41 సా॥ తె 5-34 శత
సూ॥ 1-31 వ 9-41 మె॥ 11-11 పునః వ
తె 7-28
శు॥ పంచమి జనవరి 18 గురువారం
సూ॥ పం రా 8-7 పూర్వా రా 11-49 శేష
వర్జ్యం ఉ 8-58 వరకు.

ఆంధ్రపత్రిక
తారణ సం॥ మాఘ శు॥ తృతీయ
బుధవారము

పాకిస్థాను సిద్ధాంతం

ఇటీవల నాగపూరులో నైజాం ప్రభుత్వపు ఏజంటు నవాబ్ మీర్జాయార్ జంగ్ బహదూర్ గారు పాకిస్థాన్ సిద్ధాంతంయొక్క వైపరీత్యాలను గురించి మాట్లాడుతూ ఈ విధంగా అన్నారు:

"మతాన్ని బట్టి జాతిని నిర్ణయించేట్టుంటే విపరీతములూ, అసంబద్ధములు అయిన ఫలితాలు కలుగుతవి. అనేక శతాబ్దాలుగా భారతదేశంలో నివసిస్తూ వుండే హిందువు తన మతం మార్చుకొని మరొక మతం స్వీకరించినట్టయితే పై సిద్ధాంతాన్ననుసరించి అతడు భారతీయుడు కాజాలడు. ఇంతకంటె విపరీతం వుండదు. జాతికి మతం ఆధారం కారాదు." ఐకమత్యంయొక్క ఆవశ్యకతను నిరూపణచేస్తూ హిందువులుగాని, ముస్లిములుగాని, క్రైస్తవులుగాని, తదితరు లెవరైనా ఈ దేశం తమదేనని భావించవలెననీ, కాల పరిస్థితిని చక్కగా గమనించి దేశ విభజనవల్ల కలిగే ప్రమాదాలను గుర్తించవలసిందని కూడా మీర్జా యార్ జంగ్ గారు హెచ్చరించారు. వీరొక్కరేగాదు; సుప్రసిద్ధ ముస్లింనాయకులు సర్ మీర్జా ఇస్మేల్ గారున్నూ పాకిస్థాన్ సూత్రానుగుణ్యంగా దేశ విభజన అనర్థదాయకమనే అంటున్నారు. ప్రబుద్ధ ముస్లిం జనాభిప్రాయం ఈ విధంగా ప్రకటితమవుతుండగా ముస్లింలీగు నాయకులు జిన్నా, లియాఖత్ అలీ ఖానుగార్లు మత భేదాన్ని బట్టి హిందువులు, ముస్లిములు ప్రత్యేక జాతులనీ, విభజనవల్లనే తమకూ దేశానికీ మోక్షమన్నదనీ వాదించటంకంటె విపరీతం వేరుండదు. ముస్లింలీగు విధానం హిందువులకు ప్రతికూలం కాదనీ, ముస్లిం రాజ్యాలనమ్మేళనతో పాకిస్థానుకు సంబంధం లేదనీ, బ్రిటిషు ప్రభుత్వాధికారాన్ని తొలగించడానికి ముస్లిం లీగు పాటుబడగలదనీ అవసరమని వేరుగా చెప్పనక్కరలేదు. కాబట్టి, ప్రత్యేక రాష్ట్రాలేర్పడినా దేశానికంతటికి సంబంధించిన ప్రధాన విషయాల్లో నైనా కేంద్రాధిపత్యం అవసరమని లీగు నాయకులు ఈనాడు గానిదో రేపయినా అంగీకరించక విధిలేదు.

ఎరువుల ఫ్యాక్టరీ

భారత దేశమున కంతకూ కలిపి ఏదో ఒక మామూలు యందు కాక, ప్రాంతీయ ప్రయోజనములను, ప్రకృతిసంపదను, రవాణా సదుపాయములను గమనించి వేరు వేరు ప్రాంతములందు, ఎరువుల ఫ్యాక్టరీలను నిర్మించవలసిన దని ప్రభుత్వ నివేదిక ప్రకటింపబడినపుడు సూచించి యుంటిమి. వుండటంవల్ల ముస్లిములకు ముప్పుగాని, పాకిస్థానుస్థాపనవల్ల ప్రయోజనం గానీ కలుగుతుందనీ అంగీకరించ లేకున్నాము. ఎంతవరకూ హిందువులు మహమ్మదీయులు ప్రత్యేకజాతులనీ, ఉభయులకు సామరస్యం పొసగదనీ పట్టుదలతో వాదించడం తప్ప లీగు నాయకులు పైప్రశ్నలకు తిన్నగా సమాధానం చెప్పనే లేదు.

స్వదేశ సంస్థానాలను ఉదాహరణగా చూపిస్తూ ఇండియాలో మూడవవంతు బ్రిటిషుఇండియాతో చేరి, ఇప్పటికే ప్రత్యేక రాజ్యంగా ఏర్పడిన్నదనీ, తక్కిన దేశాన్ని వేరుచేయటంవల్ల ప్రమాదమేమున్నదనీ జిన్నాగారు ప్రశ్నిస్తున్నారు. స్వదేశ సంస్థానాలు బ్రిటిష్ ప్రభుత్వంతో ప్రత్యేక సంధిచేసుకొని పరిపాలించుకొంటున్నమాట యథార్థమే అయినప్పటికీ, ఈ సంస్థానాలయొక్క స్వాతంత్ర్యం నామమాత్రమేననీ, బ్రిటిషు ప్రభుత్వంయొక్క అధికారానికి లోబడే సంస్థానాధీశులు తమ మనుగడ జరుపుకొంటున్నారన్న సంగతి జగత్ప్రసిద్ధం. సంస్థానాలను ఈ విధంగా ప్రత్యేకించి వుంచటంలో బ్రిటిషువారి స్వప్రయోజనం ఇమిడివుందన్నమాట కూడా బహిరంగ రహస్యమే. అటెలావున్నా, సంస్థానాలకుగానీ బ్రిటిషు ఇండియాకుగానీ రాజప్రతినిధి లేదా బ్రిటిషు ప్రభుత్వం వంటి కేంద్రాధిపత్యం వొకటి వున్న మాటను ఎవ్వరూ కాదనరు. పరిపాలన తొలగిపోయి భారతీయులకు స్వాతంత్ర్యం సిద్ధించినప్పుడు బ్రిటిషు ప్రభుత్వానికి బదులు భారతీయులే కేంద్రాధికారాన్ని వహించటం సహజమూ, అవసరమూ అని స్పష్టమే గదా. సంస్థానాధిపతుల తరపున వారి ప్రతినిధులు కూడా ఈ సిద్ధాంతాన్ని అంగీకరించే వున్నారు. సంస్థానాలకు భవిష్యద్భారత రాజ్యాంగంలో వుండే స్వాతంత్ర్య ప్రతిపత్తులే, ముస్లిం రాష్ట్రాలకు వుండవలెనని కోరే పక్షంలో కేంద్ర ప్రభుత్వాధికారాన్ని జిన్నాగారు కాదనవీలులేదు. హిందూ ముస్లిములు ప్రత్యేక జాతులుగా గాక, ప్రత్యేక రాష్ట్రములక్రింద పరిపాలన జరుపుకొనవచ్చునని గాంధిగారు చేసిన సూచన కూడా ఇందుకు భిన్నం కాదు. ప్రత్యేక రాష్ట్రములు ఏర్పరచుకొనడమే గాక, పరాక్రమణనుంచి ఈ రాష్ట్రాలను సంరక్షించుకోటానికి కూడా హిందువులు, ముస్లిములు పరస్పరం సహాయపడితేనే తప్ప ఈ దేశానికి స్వాతంత్ర్యం వుండదని లీగు కార్యదర్శి లియాఖత్ అలీఖానుగారు ప్రకటించారు. ఒక్క దేశరక్షణ విషయంలోనే గాక, దేశాభివృద్ధికి అవసరమైన నిర్మాణ కార్యాలన్నిటిలోనూ ఈ పరస్పరాధారం అవసరమని వేరుగా చెప్పనక్కరలేదు. కాబట్టి, ప్రత్యేక రాష్ట్రాలేర్పడినా దేశానికంతటికి సంబంధించిన ప్రధాన విషయాల్లో నైనా కేంద్రాధిపత్యం అవసరమని లీగు నాయకులు ఈనాడు గానిదో రేపయినా అంగీకరించక విధిలేదు.

ఎరువుల ఫ్యాక్టరీ

ఫ్యాక్టరీ నిర్మాణ ఘనతకు అన్ని విధము లైన సౌకర్యములు యుండుటవల్ల బెజవాడయందు ఒక ఫ్యాక్టరీని నిర్మించ వలెనని కూడ సూచించియుంటిమి. గత వారమున నూజివీడునందు సమావేశమైన కృష్ణాజిల్లా ఆంధ్రమహాసభవారు ఎరువులఫ్యాక్టరీ బెజవాడయందే నిర్మించవలెనని తీర్మానము చేసియుండిరి. ఈ తీర్మానము యావదాంధ్రుల మనోభావాన్ని వెలిబుచ్చుచున్నదనుటకు సందేహములేదు. కాని ఈ సూచనకు విముఖులైనవారు, దానికి రాష్ట్రీయ తత్వమును ఆపాదించుటకు వెనుదీయరు. అది వారి పాక్షికదృష్టికి నిదర్శనము గాని, బెజవాడలో ఎరువుల ఫ్యాక్టరీ నిర్మించవలెనను నాదములో గల సహజ పటుత్వమును తగ్గింపజాలదు.

ఫ్యాక్టరీ నిర్మాణ ఉద్దేశములు సఫలీకృత మగుటకు తగిన సదుపాయము లుండుట వల్లనే, దానిని బెజవాడలో నిర్మించవలసినదని, ఆంధ్రులు కోరుచున్నారు కాని, ఆంధ్రుల పట్టణమై నంతమాత్రమున దాని కేదో ప్రత్యేకత ఉన్నదనీ, అందువల్ల అక్కడ నిర్మించవలెననీ వారు ఆందోళన చేయుటలేదు. బెజవాడలో ఫ్యాక్టరీ నిర్మించిన, బొంబాయి, మధ్యప్రాంతముల వారికి కూడా అంగీకారముగానుండు నన్న సంగతి పై వాదమును ధృవపరచ గలదు. కాబట్టి ప్రభుత్వము ఈ విషయములన్నిటినీ గమనించి, ఫ్యాక్టరీ నిర్మాణమునకు బెజవాడకు గల సహజ సౌకర్యములను గుర్తించి అక్కడే నిర్మించుటకు నిర్ణయించెదరని ఆశించుచున్నాము.

ఎన్నిపాడు హత్యకేసు

7 గురు ముద్దాయిలకు హైకోర్టులో ఉరిశిక్ష ఖాయమైంది

చెన్నపురి, జనవరి 16: కర్నూలుజిల్లా ఎన్నిపాడు హత్యకేసులో తీర్పునిస్తూ మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తులు కింగ్, బెల్ గారలు ముద్దాయిలందరికీ ఉరిశిక్ష ఖాయం చేశారు.

ఏడవ ముద్దాయి పిట్టా సుబ్బారెడ్డి ఎన్నిపాడులో మోకుబట్టైతు. మంచి పలుకుబడి గలవాడు. 1931 లో ఆతని తమ్ముడు నారపరెడ్డి హత్య జరిగినప్పటి నుంచీ ఆ గ్రామస్థుడే గాజులపల్లి చలమన్నకడి ఫెన్సతపు పనిచేశాడని ఇద్దరికీ కక్ష బయలుదేరింది. తరువాత మరికొన్ని సంఘటనలవల్ల ఆ పొగరాజుతూ వచ్చింది. 6 వ ముద్దాయి బోయపీరన్న, బండిఆత్మకూరులో 7 వ ముద్దాయి పొలం కౌపుగా ఉంటున్నాడు పిట్టా రామిరెడ్డి (2 వ ముద్దాయి), అబ్బిరెడ్డి (3 వ ము) నాగిరెడ్డి (4 వ ము), సలవల రామిరెడ్డి (5 ము) 7 వ ముద్దాయి బంధువులు. వీరిలో, సుబ్బారెడ్డికలవడి పోలో పని చేసేవాడు సుబ్బారెడ్డికి సారాడిపోలు ఉన్నాయి ఫారెస్టు కంట్రాక్టరుకూడా మొదట ముద్దాయి పిల్లల ఈశ్వరరెడ్డి సుబ్బారెడ్డితో కలసి కాంట్రాక్టులు తీసుకొనేవాడు. గాజులపల్లి చలమన్న, ముగ్గురితో గతి సంవత్సరం ఏప్రిల్ 3 వ తేదీన 10 గం॥ల వేళ, ఎద్దులబేరం నిమిత్తం వెడుతుండగా, పర్లపల్లి సరిహద్దులో కర్నూలు - కడప కాల్వచగ్గర దారికాని పూర్వకార్యాన్యాయమున చేసి, చంపాలని పట్టుచేసి, దొమ్మజరిపి, 1, 4, 5 ముద్దాయిలు చలమన్నను హత్య చేశారనీ మిగతావారు ముద్దస్తు నిచ్చారనీ ప్రాథమ్యమునుబట్టి కర్నూలు జిల్లా సెషన్సుజడ్జి ముద్దాయిలందరూ నేరం చేశారని ఉరిశిక్ష విధించారు.

ఆకేసు హైకోర్టుకు వచ్చింది. న్యా॥ కింగ్, న్యా॥ బెల్ గారలుఖైదీ సాక్ష్యాలు విచారించి ఇవాళ తీర్పునిచ్చుతూ, ముద్దాయిలంతా చలమన్నహత్యకు కొంచెమించుమించు సమాన భాగస్థులేనని, తగినసాక్ష్యం ఉన్నదనీ, 6వ ముద్దాయి చేతిలో ఆయుధం లేకపోయినా హత్య జరగటానికి ప్రేరణలో ఇతరులకు ఏమీ తీసిపోడనీ, కీలకం దరూ నేరంచేశారనీ ఉరిశిక్ష ఖాయం చేశారు.

శ్రీయుతులు సి. వి. వెంకటనరసింహారావు, కె. వరదరావు, డి. వి. కృష్ణారావు, ఎ. భుజంగరావుగారలూ, ముద్దాయిల తరఫున, పబ్లిక్ ప్రాసిక్యూటరు ప్రాసిక్యూషను తరఫున వాదించారు.

బొంబాయి ప్రణాళిక

ఆయవ్యయాల విచారణ

రెండోభాగం ప్రచురించారు

బొంబాయి, జనవరి 16: భారత ఆర్థికాభివర్ధకమైన పదిహేనేళ్ల ప్రణాళిక రెండోభాగం ఇపుడే ప్రకటించారు. మొదటిభాగం ప్రధానమైన ఏడుగురు పారిశ్రామిక కుబేరులు దీన్ని తయారుచేశారు. జాతి ఆదాయమును వినియోగించు విషయమునూ ఆర్థికవ్యవస్థలో ప్రభుత్వం ఎలా ప్రవర్తించ బలసిందీనీ ఇందులో సమగ్రంగా వివరించారు. కష్టించినవారికే ఫలితం న్యాయంగా పంపిణీ కావలెనుగాని పలువురికి చెందవలసినది ఏకొద్దిమందో భుక్తపరచుకోరాదని వీరు ఉద్ఘోషించారు. ప్రజల దరిద్రాన్ని పేరుకైనా లేకుండా పోగొట్టి వారి జీవితప్రమాణాన్ని పెంచటం పనిగా పెట్టుకోకపోతే ఎలాటి ప్రణాళికను గ్రహించవల్సిన్దేదని వీరు భావిస్తున్నారు. ఆదాయంలో అసమానపు అంతరాలు లేకుండా చేయడమూ, జాతిసంతకున్నూ కనీసపుఫాయదా జీవితప్రమాణం నిర్ణయించడమున్నూ ఈ రెండో భాగంలో జరిగింది

ముందు ముందు ఆదాయాలు సమానఫాయదా పంపిణీ కావలెనంటే ఆస్తులు విశ్వస్వాత్మలు తేడాలు లేకుండా సర్దాలి. అంటే ప్రతిమనిషీ జన్మయోగ్యంగా బ్రతకటానికి కొంత ఆదాయం కనీసం ఉండి తీరాలి. ఇందుకని రెండు పద్ధతులు ఊహిస్తున్నారు. ఒకటి ఆదాయపు పన్నుపెంచటం. రెండోది జీవనవ్యయాలు తగ్గించటం. వ్యక్తులు వర్గాలు ఆర్జించుకునే ఆదాయాల్లో తేడాలు ఘోరంగా లేకుండా చేయాలి. ఇందుకని సరాసరి ఆయా ప్రజలమీద పన్నులు విధించటమే ప్రధానోపాయం.

పరిశ్రమల్లో పనిచేసే కూలీలకు కమతంలో పనిచేసే కూలీలకు యిప్పటి కూలీ రేట్లల్లో తేడా ఉంది. తగిన విధంగా కనీస పరు రేట్లు ఏర్పాటుచేసి ఈ తేడా పోగొట్టాలి. ఇందుకని బట్టల మిల్లులు, పంచదార మిల్లులు, సిమెంటు ఫాక్టరీలు మొదలైన వాట్లల్లో ఉపక్రమించవచ్చును.

జీవితం జరుగుబాటుకయే ఖర్చు తగ్గించటానికి ఆదుకోనూ నిరుపేదలకి లాభంగా సామాజిక, మాధ్యమిక, నయాబ్ విద్యాభ్యాసము, వైద్యచికిత్స మొదలైనవి ఉచితంగా జరిగించాలి. విద్యుత్పరిశ్రమ రవాణా సౌకర్యములు మొదలైనవి అందరికీ అంటుబాటులో నుండుటకు ఆయా సంస్థలకు ధన సహాయంచేసి వినియోగించుకునే వాడికి ఖర్చు తగ్గించాలి.

ఆదాయాల్లో ఘోరమైన తేడాలు లేకుండా చేయడానికి గాను వ్యక్తుల ఆదాయాలు హద్దుపద్దుల్లో ఉండేట్టుగా ఆదాయపు పన్నును క్రమితంగా పెంచవలెనని వీరు సూచిస్తున్నారు.

ఇలేకన్న హెచ్చుచేటున, ఆర్జించుకోకుండా అనుభవించే ఆస్తులకు పన్నులు విధించాలి వ్యవసాయ ఫలసాయానికి పన్నులుండాలి - మరణసుంకాలు విధించాలి ఇలా అయితే ఇప్పటి అసమానపు అంతరాలు తొలగునని వీరు తమ ప్రణాళిక చెరవేయవనన్నీ వీరు సూచిస్తున్నారు.

ప్రభుత్వానికి విధిచేత పూర్వకంగా ఉన్న శాసనాధికారాలను హెచ్చించటం అవసరము. ఇందువలన సర్వాధికారతంత్రమైన ప్రభుత్వంవచ్చితీరుతుందనే ఆక్షేపణను వీరు నిరసిస్తున్నారు. ప్రజారాజ్యాలు చక్కగా ప్రణాళికలు వేసి యుద్ధనిర్వహణకు తమ సంపత్తిని ఉపయోగించుకో గలిగితే దారిద్రం, శోకం, అజ్ఞానం మొదలైన సాంఘిక దుర్గుణాలను కూడా నివారించగలరనే వీరు వాదించుచున్నారు.

ప్రభుత్వమే ఈ ప్రణాళిక నిర్వాహక సంస్థలను పెట్టి నడుపుటకన్న ప్రభుత్వము అదుపుచేయుట ఎక్కువ ముఖ్యమని వీరి భావము.

వాస్తవముగా ప్రణాళికను అమలుపరచే సమయంలో సాధారణాధికారములే కాకుండా తాత్కాలికముగా మరికొన్ని అధికారములను ప్రభుత్వము లాగవలసి యుండును.

ఆంధ్రవిశ్వవిద్యాలయం

ప్రిలిజస్ట్రేషను ఫలితాలు

ముందటి తరవాత: 2 4 6 7 15 16 17 18 19 21 24 25 27 31 32 34 42 43 45 51 54.

రెండవ తరవాత: 3 5 8 9 11 20 23 26 28 29 35 38 40 46 48 50 52 53 55.

ఆర్గానిక్ కెమిస్ట్రీలో కృతార్థులైనవారు
1 44.

ఫిజిక్సులో కృతార్థులైనవారు
1 44.

వైద్యశాలజీలో కృతార్థులైనవారు
10 14 22 41 17.

32, 37, 39 నెంబరు విద్యార్థులు ఫలితాలు తరువాత ప్రకటింపబడునని రిజిస్ట్రారు గారు వ్రాసియున్నారు.

సంస్మరణ:

కోడి రామమూర్తినాయుడు

1936 వ సంవత్సరము 16వ జనవరి తేదీన ఆంధ్రవీరకంఠీరవుడు శ్రీకోడి రామమూర్తినాయుడు ఒరిస్సాదేశములో మదనమోహన మాళవీయ పండితుడిచ్చిన ఫిరంగులతో కాలము వెళ్లదీస్తున్నవాడున్నూ, బాంగ్లాభాషలో కథలు నవలలూవ్రాసి జగద్విజయమానముగా వెలిగిన శరత్ చంద్ర ఛటర్జియున్నూ స్వర్గతులయినారు.

తూర్పుతీరాన ఈ రెండు ప్రధానరాష్ట్రాలలో ఒక్కనాడే వీరుభయులూ దివంగతులు కావడము చిత్రమే.

(ఈయన 16-వ జనవరి (1938) తేదీన ఒరిస్సాదేశములో సంబలపురములో స్వర్గస్థుడయినాడు)

అలహాబాద్‌లో కాంగ్రెసు జరుగుతుంది. దానితో బాటు వస్త్రపారిశ్రామిక ప్రదర్శనానికి ఏర్పాట్లు జరుగుతూఉన్నవి. ఆసమయంలో లోకమాన్య బాలగంగాధరతిలక్ దగ్గిరనుంచి కోడి రామమూర్తినాయుడుకు వర్తమానము వచ్చింది. అందరు పహిల్వాన్‌లతోనూ యావత్తు సర్కస్‌లోనూ అలహాబాద్ రమ్మని ఆవర్తమానము. ఇండస్ట్రియల్ అభివృద్ధిని ఆనాటి అందరు రాజకీయవేత్తలూ అభిలషించినారు. ఒక్కతిలకు మాత్రము జాతిఅంతా ప్రతిస్త్రీ ప్రతి పురుషుడూ ప్రతిబిడ్డా ముందుగా బలవంతులు కావలెనని కోరినాడు. అందుకోసము ఆంధ్రవీరకంఠీరవుణ్ణి-జగదేకవీరకంఠీరవుణ్ణి రమ్మని టెలిగ్రాము ఇచ్చినాడు.

అలహాబాద్‌కు మధ్యాహ్నము అయ్యేసరికి ఆంధ్రవీరకంఠీరవుడు దిగినాడు. ఎట్లా దిగాడు?— స్పెషల్ ట్రయిన్‌లో వచ్చాడు. నూరుమంది హిందూదేశ పహిల్వాన్లు యూరపు ఖండము నుంచి ప్రత్యేకముగా వచ్చి ఆయన దగ్గిర తర్ఫీదు పొందిన ముష్టియుద్ధపు బాక్సర్లూ హిందూ ముసల్మాను బాక్సర్లు డెబ్బయి మంది జగత్ప్రసిద్ధి పొందిన రవ్వన్ కోస్కుళ్ల ట్రూపూ పరిషియా దేశమునుంచి వచ్చి ఆయన కొలువులో ఉన్న ఆరుగురు అప్సరసలలాంటి నాట్యకత్తెలూ, ఇంకా ఇతరసాములు గరడీలు చేసేవారూ అంతకలసి 1800 మంది అనుచరులతో అలహాబాదులో దిగినాడు. సాయంత్రము నాల్గున్నరఅయ్యేసరికి అయిదువేల జనము పట్టే గుడారము వేసివేసినారు. రాత్రికి ప్రదర్శనము అన్నాడు. ఆనాడు అలహాబాదుఅంతా అతిసంచుట్టూ మూగింది. మహారాజాధిరాజులు చేయలేని అన్నదానము చేసినాడు. కాంగ్రెసు జరిగే మూడు రోజులూ అలహాబాదులో మృష్టాన్నము పెడతానని అన్నాడు, పెట్టినాడు. దేశాబలము చూపించినాడు, ఆంగ్రుడు అతడు, లోకమాన్య తిలకు-తిలకుమహారాజు-కాదు- తిలకు మహాదేవుడికి అతడు ప్రియశిష్యుడు, ఆమహాదేవుడు - ఆమహారాష్ట్రీడు రామమూర్తిని తమ్ముడూ అని పిలిచేవాడు. మన భారతదేశములో కాదు, ఖండఖండాంతరాలకు పోయి మన దేశాబలము ఏమిటో మన ప్రజ్ఞ ఏమిటో చూపించిరి- తమ్ముడూ అన్నాడు మహారాష్ట్రీడు-తిలకుమహాదేవుడు.

రామమూర్తినాయుడు ఒక్క-అమెరికా దేశము తప్ప భూభాగములో అన్నిదేశాలలోనూ 1600 మంది అనుచరులతో సంచారముచేసినాడు. జపానులో ఆయన్ను చూచి కీర్చలేక విషముపెట్టడానికి ప్రయత్నము చేశారు. కాని ఆంగ్రుడు అంతిమాత్రానికి అంతరించలేదు.

లండన్‌నగరులో ఆయన గొలుసులు తెంచుతూఉంటే-మోటార్లను ఆపుతూఉంటే - వక్షస్థలము మీద మూడు టన్నుల ఎనుగు నడుస్తూ ఉంటే బ్రిటిషు ప్రభువులు జోహారు అన్నారు.

ప్యారిసునగరములో ఒక్కసారిగా నలుగురండల పహిల్వాన్లు లంగోటీలతో కుస్తీలు పట్టుకూఉంటే వారిసరుకు రామమూర్తినాయుడు విలాసముగా వీక్షిస్తూ నిలుచుని ఉంటే పరాసాంగనలు పరుగెత్తుకొంటూవచ్చి తన్మయముతో ఆయన్ను ముద్దుపెట్టుకొన్నారు.

ఆయన ఆంధ్రవీరకంఠీరవుడు. కలియుగభీముడు. వీరజయహాను మానుడు, ఆస్ట్రేలియాలన్న ఇండియన్ హెర్క్యూలీస్-

పలిసంవత్సరాలలో ఒకకోటీ యాభై లక్షరూపాయలు జానపదార్థాలు చేసినాడు నివరసు పండిత మదనమోహనమాళవీయుడు హిందూయూనివర్సిటీలో యిచ్చించిన పింగళితో స్వర్గతుడయినాడు.

బసంతచంద్రఘోషు

అపీలులో ఫెడరల్‌కోర్టు తీర్పు

న్యూఢిల్లీ, జనవరి 15: డిటెన్యూ అయిన బసంత చంద్రఘోషుగారి అపీలును నేడు ఫెడరల్‌కోర్టువారు కొట్టివేసిరి. దేశరక్షణమునకును, యుద్ధమును సమర్థముగా నిర్వహించుటకును ప్రతికూలముగా చేసినందుకు నన్ను డిటెయిను చేయలేదు. న్యాయవాదికను నేను దే. ర. నిబంధనల క్రింద హ్రాజ్ చేయబడిన చాలమంది పక్షమున వాదించుచేనన్ను డిటెయిను చేసిరి.' అని బసంతచంద్రఘోషు వాదించెను. వీరోరు అడ్వొకేటు జనరలు చెప్పదానిని వినకుండానే న్యాయమూర్తులు అపీలు కొట్టివేసిరి. కారణములు దరిమిలను తెలుపబడునని తలవిచ్చిరి. అ. ప్రె.

జయప్రకాశ్ నారాయణ్ దరఖాస్తు

లాహోరుహైకోర్టులో హియరింగు

లాహోరు, జనవరి 15: అ. భా. కాంగ్రెసు సోషలిస్టుపార్టీ కార్యదర్శియగు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ గారి హేబియస్ కార్పసు దరఖాస్తు నేడు లాహోరు హైకోర్టులో న్యాయమహమ్మదు మునీర్ గారియెదుట హియరింగుకువచ్చెను

హైకోర్టువారియెదుట తమ్ము స్వయముగా హాజరుకావలసినదని ప్రార్థించుచు శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌గారు లాహోరు కోటు ఫౌజదారీ అధికారుల ద్వారా హైకోర్టువారికి దరఖాస్తు పంపుకొనియుండెను ప్రభుత్వమువారి ఉత్తరువుల ననుసరించి తానీదరఖాస్తును ప్రతిఘటింపదలచుచుండెనని ఆడ్వొకేట్ జనరలు శ్రీ బసంతకృష్ణఖానా గారు మనవిచేసిరి ఇదు విషయమై జనవరి 30 తేదీన విచారణ జరుగునని న్యాయమూర్తి ప్రభుత్వమువారికి నోటీసు జారీచేసిరి. శ్రీ జయప్రకాశ్ నారాయణగారితోబాటు అరెస్టుకాబడిన సోషలిస్టు నాయకుడు రామనోహర్ లోహియాగారి హేబియస్ కార్పస్ దరఖాస్తుగూడ న్యా॥ మహమ్మద్ మునీర్ గారు జనవరి 30 తేదీన విచారించెదరు. పెరసాలలో తన న్యాయవాదిని ఇంటర్వ్యూ చేయుటకు డా॥ మనోహర్ లోహియాగారికి అనుమతి యొసంగబడెను.

రాబోవు స్వాతంత్ర్య దినోత్సవము

మహారాష్ట్ర కాంగ్రెసుకమిటీ ప్రకటన లేఖ

పూనా, జనవరి 16: మహారాష్ట్ర కాంగ్రెస్‌కమిటీ అధ్యక్షులు ఎస్. వి. గాడ్గిల్ గారు మహారాష్ట్ర నిర్మాణసంఘం వారా ఒక ప్రకటనలేఖ జారీచేశారు. జనవరి 26 తేదీన స్వాతంత్ర్య దినోత్సవము జరుపుటకు సంఘమువారు తలపెట్టిన కార్యక్రమమును కాంగ్రెస్ వాదులందరు సంపూర్ణముగా అమలుచేయవలెనని ఈ ప్రకటనలేఖ తెలుపుచున్నది మామూలు పతాకావందనోత్సవమూ, సూత్రాయజ్ఞము, స్వాతంత్ర్యప్రతిజ్ఞ వైగొనుట మాత్రమేగాక అనాథ పిల్లలనదేర్చుటకు ప్రత్యేకంగా కృషిచేయవలెనని కాంగ్రెస్ వాదులందరు కోరబడుచున్నారు. నిర్మాణ కార్యక్రమములో ప్రాముఖ్యమైనదిగా ఒక ప్రతిజ్ఞగూడ తయారుచేయబడినది. అనుమతింపబడిన ప్రదేశములలో బహిరంగసభలు, ఊరేగింపులు జరుపవలదని ప్రకటనలేఖ కోరుచున్నది.

అలహాబాద్‌లో కాంగ్రెస్ సభ్యత్వం

సంయుక్త రాష్ట్రాలలోని రాష్ట్రాలజిల్లా పట్టణ కాంగ్రెస్ అసెంబ్లీ ఒక ప్రతిపాదనచేయ నిశ్చయించబడింది. ఇందులో పరదేశీ కాంగ్రెస్‌వాదుల పేర్లు చేరస్తారు. అనుమతిగా విభజింపబడి తిమిపేరను ఈపట్టులో చేర్చమనికోరే కాంగ్రెస్ వాదులు దరఖాస్తులు పెట్టుకోవాలి. వీ దరఖాస్తుల పరిశీలించి అ వాతలను నిర్ణయించటానికి జడ్జి నేర్పాటు చేస్తారు. సదా ఖద్దరు ధరించేవారూ, కాంగ్రెస్‌కే లోంగి కట్టుబడి వుండేవారే ఇందుకు అర్హులు.

లక్ష్మీకాంతం హత్యకేసు

మదురాసు, జనవరి 16: సి. యస్. లక్ష్మీకాంతం హత్యకేసు సందర్భమున అరెస్టుగావింపబడిన పదిమంది, అయ్యపిర సీనన్, రాజాబాదర్, నాగలింగం, అయుమగం, రాజగోపాల్, రామలింగం, రాజప్పన్, జయానందం రిమాండు కాలం యీ దినం ముగిసినందున వారలు రాజధాని ప్రధాన మేజస్ట్రీటు ఎదుట హాజరుచేయబడిరి. మేజస్ట్రీటువారికి తిరిగి యీ నెల 27 వ తేదీవరకు రిమాండులో నుంచుమని ఉత్తరువు ఏర్పరచెను.

ఈ కేసు సందర్భమున అరెస్టు అయిన సినిమా నటుడు శ్రీకృష్ణులు నాయుడుగారిని కోర్టు కమిటీవారు యీనెల జనవరి 20 వ తేదీవరకు రిమాండులో నుంచెను.

సంగ్రహ వార్తలు

డా॥ అంబేద్కర్ అధ్యక్షతను అ. భా. నిమ్నజాతుల సమావేశం ఏప్రిల్ మొదటివారంలో పానిపట్టులో జరుగనుంది.

ఈస్టరు సెలవల్లో జరుగనున్న ముస్లిం లీగు వార్షికసమావేశానికి సన్నాహాలు జరుగుతున్నాయి మాండాట్ నవాబ్‌గారు అధ్యక్షులుగానూ, ముంతాజ్ దౌలతానాగారు కార్యదర్శిగానూ ఒక సన్నాహ సంఘం ఏర్పడింది.

ఎన్నికల అనంతరం లాంఛనంగా రాజీనామా నిచ్చి ఈపట్టు ప్రధాన మంత్రి మంత్రివర్గాన్ని పునర్నిర్మాణం చేశారు.

"ఎన్నికలకుబాధ నేనన భవిస్తున్నాను. 15 రోజుదిని ఉరితీస్తే, నాకుగాని బాధర్తకత్తకు గాని నాతి చేయరు. వారిని ఉరితీసి వారిభార్యల విగత భర్తృకల చెయ్యొద్దు" అని చిమూర్ సంఘటనల్లో మరణించిన ఒకని భార్యఅయిన ఎలివార్ సుబావని మధ్యరాష్ట్రాల గవర్నరుకు విన్నపం పంపుకుంది.

కలకత్తా హైకోర్టులోని 62 బారిస్టర్లు చిమూర్, అష్టికేసుల ముద్దాయిల ఉరిదండనసమలజయపర్యవసాన విజ్ఞప్తి చేశారు.

భవిష్యద్భారత సేనా నివాసాల నిర్మాణాన్నిగూర్చి సిఫార్సులు చెయ్యటానికి సైనిక పునర్నిర్మాణ సమస్యను ఒకదాన్ని ఏర్పరచ వలసిందిగా సర్దార్ మంగళసింగ్ గారు సెంట్రల్ అసెంబ్లీలో ప్రతిపాదించటానికి ఒక తీర్మానాన్ని నోటీసిచ్చారు.

పూర్ణిమా బెర్జీ, కుంతే, కె. జి. పట్వర్ధన్, ఎస్. పి. తాల్పూల్, కోటక్ అనువారు కాంగ్రెసు డెలెగ్యూలను ఎరవాడ జైలునుంచి విడిచిపెట్టారు. పురుషోత్తం దాస్ త్రికందాస్, మే 12 గురు బొంబాయి డెలెగ్యూలను మరికొంతకాలం ఎరవాడలోనే ఉంచటానికి నోటీసులు జారీచేస్తున్నారని తెలుస్తోంది.

మీరాబెన్ షహ్రాన్‌పూర్, జిల్లాలో ముల్దాస్పూర్‌లో తన సిద్ధాంతాల ననుసరించి ఒక ఆశ్రమాన్ని స్థాపించింది.

నాసిక్ కాంగ్రెసువాలంటి హాజరవాడము సేవకుపోగా "ముమ్మల్ని వదలిపెట్టండి" అనే అక్షరాలుగల అట్టలూ, ఇష్టమీద నల్లజెండాలు కనిపించినయి. విందుకు పిలవగా హాస్టలులోని నిమ్నజాతుల విద్యార్థులు రావటం మానేశారు.

హిందీసాహిత్య సమ్మేళనంవారి వచ్చే సమావేశం ఉదయపూర్ జరపటానికి టాండన్ గారి అధ్యక్షతను జరిగిన స్థాయీ సంఘంవారు నిశ్చయించారు. ఆలిండియా రేడియోవారి హిందీ వ్యతిరేక పద్ధతినిగూర్చి ఆలోచించటానికి ముగ్గురు సభ్యులు గల ఒక సంఘాన్ని నియమించారు.

సింధు డెప్యూటీ స్పీకరు శ్రీమతి జెఠీ నిఘాలానికి బొంబైలో ఒక ప్రయివేటు నర్సింగ్ హోంలో అపరేషను జరిగింది. ఆమె కోలుకుంటోంది.

"ఇతరదరకూ, కాలపరిణతమైన రాచరికపు పద్ధతినే మనం పాలిస్తున్నాము. ఇక రాచరికానికి ప్రజాస్వామ్యాన్ని పాదుపవలసి ఉంటుంది" అని రత్నాంమహారాజా సర్ సజ్జన్‌సింగ్ రత్లం మున్సిపల్ బోర్డు ప్రారంభోత్సవం చేస్తూ చెప్పారు.

పట్టణ వార్తలు

చెన్నపురి ఆంధ్రమహాసభ

బ్రహ్మశ్రీ మాధవపెద్ది బుచ్చి సుందర రామశాస్త్రిగారు 18 వ తేదీ శనివారం సాయంత్రం 6 గం॥లకు వి. పి. హాలులో కార్యక్రమం చేస్తారు.

దేశోద్ధారకుని చిత్రపటావిష్కరణ

మద్రాసు పెరియమెట్టు యం. సి. రాజా మెమోరియల్ హాలునందు ఆంధ్ర రాష్ట్ర హరిజన నివాససంఘ ప్రథమ అధ్యక్షులు బ్ర॥ శ్రీ॥ దేశోద్

నోటీసులు

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా, 1945-46 సం॥కు మ్యునిసిపాలిటీతాలూకు బండమార్కెట్లు వగయిరా గుత్తలు మ్యునిసిపలుఆఫీసులో 30-1-45 తేదీ పగలు 2 గం॥కున్ను, అవసరమైనయెడల ఆ దర్మ్మవారినములలోను, పట్లకు వేలం వేయబడును.

అందునుగురించి, కావలసిన ఏ సోగత్లు అయినను, మ్యునిసిపలు ఆఫీసులో ఆఫీసు వేళలయందు తెలిసికొనవచ్చును.

మ్యునిసిపలుఆఫీసు, అవనిగడ్డ, తే 10-1-45 } జె. మోహనరావు, కమీషనరు.

మద్రాసు కార్పొరేషన్ దిగువ అయిటములు 1-4-1945

మొదలు ఒక సంవత్సరము వరకు సరఫరా చేయుటకు మద్రాసు కార్పొరేషన్ కమీషనరగారిచే 25-1-1945 గురువారము సా॥ 3 గం॥లవరకు వేర్వేరుగా సీలుచేసిన టెండర్లు తీసికొనబడును.

1. చింతాద్రిపేట, అయ్యామొదలిస్ట్రీటులోని, మధ్యాహ్న భోజనకేంద్రమునకున్ను, సిటీలో ఉత్తరం, దక్షిణం రేంజీలయందు తెరవబడు యింకా రెండు కేంద్రములకున్ను, ఆహార సామానులు స్టోరు సప్లయి చేయుట.

2. మధ్యాహ్న భోజన కేంద్రములకు కూరగాయలు సప్లయి చేయుట.

3. స్కూళ్లకు మహమ్మదీయ బాలికలను తీసికొని పోవుటకు యెద్దుబండ్లను సప్లయి చేయుట.

ప్రతి టెండరు నిర్ణీతఫారములో పంపవలెను. 1-వ అయిటమునకు రు 300/-ఇచ్చి 2, 3 అయిటములకు ఒక్కొక దానికి రు 200/-ల వంతునయిన్నూ కార్పొరేషన్ ట్రెజరీలో చెల్లించి సదరు రసీదు ప్రతి టెండరుతో జతపరిచి పంపవలెను. టెండరుతో సగరు గాని కరెన్సీ నోట్లుగాని పంపినచో తీసికొనబడవు.

టెండరుచేసిన సామానుల మచ్చు, పెద్ద తెల్ల సీసాలలో 3/4 వంతు వరకు నింపి సీలుచేసి పంపవలెను.

ఏ కారణములు నిరూపింపకయే తిరస్కరించు టెండరును గాని మరి దేనియితర టెండరును గాని నిరాకరించుటకు కమీషనరుగారికి అధికారము కలదు. కమీషనరు గారు అవరమని తలంచినట్లుగా కంట్రాక్టు మొత్తముగా గాని, భాగములుగా పేరుచేసి గాని యివ్వవచ్చును.

టెండర్లు పరిష్కారము కాకమునుపే యే టెండరుదారైనను తన టెండరును వుపసంహరింపుకొనే యెడల, అతని డిపాజిటు మొత్తము కార్పొరేషనువారు స్వాధీనపరచుకొనెదరు.

ఏవయినా మిగతా వివరములు తెలిసికొనదలచిన యెడల మద్రాసు కార్పొరేషన్ యెడ్యుకేషనల్ ఆఫీసరుగారినుండి తెలిసికొనవచ్చును.

టెండరు ఫారములు, షెడ్యూలు వగయిరా పైన తెలిపినవాటిలో ప్రతి టెండరు కాపీకి రు. 3/-ల వంతున యెడ్యుకేషనల్ ఆఫీసరుగారికద్ద చెల్లించి తీసికొనవచ్చును.

రిపబ్లిక్ డిగ్రీ. } జే. పి. ఎల్. నాయక్, 11-1-1945. కమీషనరు

బెంగాల్ నాగపూర్ రైల్వే

సింహాచలములో మాఘమేళకు రైలుద్వారా ప్రయాణ నిషేధము

భారతదేశ రక్షణ చట్టము క్రింద మద్రాసు గవర్నమెంటువారు జారీ చేసిన వుత్తరువు మేరకు సింహాచలములో మాఘ మేళకు పోవుచున్నట్లు తలంపబడిన యే ప్రయాణీకునికి గూడ 20-1-45 మొదలు 28-1-45 వరకు (రెండు రోజులు సహా) 3-2-45 నుండలు 11-2-45 వరకు (రెండు రోజులు సహా) రైల్వేవారు టికెట్లు యివ్వరు.

ఈ నిబంధన బి. ఎన్. రైల్వే తాలూకు పెందుర్తి, విశాఖపట్టణం టౌన్ (రెండు స్టేషనులు సహా) మధ్య యే స్టేషనులకైనను ప్రయాణము చేయదలంచినవారికి వర్తించును

కమర్షియల్ ట్రాఫిక్ మేనేజరు.

సాటిలేని

బిళ్లలు చేయు మెషిను

5/16", 3/8", 7/16", డయామీటర్సు

½ గ్రెయిన్ మొదలు 14 గ్రెయినుల బిళ్లలకు.

గవర్నరుగారి సర్జన్, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్, తాతా విరస్ అండ్ కంపెనీ లిమిటెడ్, డిస్ట్రిక్టు మేజస్ట్రేటు గార్లచే కొనియాడబడినది.

ఇది నికిల్‌తో బాగా ఫినిష్ చేయబడినది మూడూరు 80 తులముల బరువు. యిత్తడితో చేయబడినది. చాలకాలము పనిచేయు మెషిన్. ఆస్పత్రి, క్విపైనే మాదిరి బిళ్లలను కోరిన మందములో యే రకము పౌడర్, లేక పేస్టునుండిగైనను (నీరా, పంచదార, మందులుమొదగైనా) గంటకు 300 మొదలు 400 వరకు బిళ్లలను చేయును. కేటలాగులేదు. ఖరీదు రు. 15/- పోస్టేజి రు. 1/- ఇంపోర్టు లైసెన్సు వద్దు. తగినంత రు 20/-లు.

THE TABLET MACHINE WORKS,
69, Kayasthan Road, Cawnpore. U. P.

మంచిరాగులకై కలెక్టరుకు మహజరు

హింమాపురం, జనవరి 13: ప్రస్తుతము ప్రభుత్వమువారు పిల్లకోతి ఆపరేటివు బ్యాంకు ద్వారా యిచ్చు సరఫరా చేయుచున్న రాగులు చాల పాతగానుండి వాసన పట్టినవి. అందుకు తోడుగా పైరాగుల నిండ గుమ్మి పొట్టు చేరంగున ముఖ్యముగా బీదలకు చాల తొందర కలుగుచున్నది. ఈ విషయ మీదవరకే ప్రజాదోషన ద్వారా ప్రభుత్వము గుర్తించి పైరాగులను సంభ్రపరచి అమ్మకలెనని ఉత్తరువు చేసియు డి॥. పైయుత్తరువు తాత్కాలికముగా పనిచేసినదికాని ప్రస్తుతము యధారీతి దుమ్మగానులే అమ్మకమవుచున్నవి. రాగులు తిను బీదలు స్థానిక హరిజన ఎం. ఎల్. ఎ. కదిరిప్పగారి అధ్వర్యమున నొక మహజరు తయారుచేసి అందు పై విషయములు తెల్పుతూ జిల్లా కలెక్టరుగారికి పంపిరి.

కిరసన అయిలుకై అవస్థ

పాతకిరసనాయిలు రేషనుకార్డుల కాలపరిమితి అయిపోయినందునను, నూతనముగ ప్రభుత్వమువారు కార్డులీయనందునను, కిరసన్ అయిల్ విషయములో ప్రజలు చాల అవస్థలు పడుతున్నారు.

ప్లేగు బాధితులకు వస్త్రదానం

ప్లేగు రిలీఫ్ కమిటీవారు ప్లేగువల్ల నిస్సహాయులైన బీదలకు వస్త్రదానము చేయుట ముఖ్యమని గమనించి విరాళమునకై విజ్ఞప్తి చేయగా శ్రీ దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగారు అందుకు రు 500 లు విరాళముగా నొసగిరి.

మంచి బియ్యం సప్లయి చెయ్యాలి

నంద్యాల మహిళల తీర్మానం

నంద్యాల, జనవరి 13: స్థానిక భారత మహిళాసమాజం పంచమ వార్షికోత్సవం కిందటివారం శ్రీమతి బి. శారదమ్మగారి అధ్యక్షతన జరిగింది.

స్థానిక రేషనింగు షాపులలో అమ్మకమవుతున్న జొన్నలు, బియ్యం బాగుండడంలేదనీ, వాటిని ఉపయోగించడం వల్ల ప్రజల ఆరోగ్యం చెడుతోందనీ, ప్రభుత్వంవారు మంచిరకము బియ్యం ధాన్యం పంపి ఈకష్టాన్ని వెంటనే తొలగించాలనీ తీర్మానం జరిగింది.

కొత్త ఏడాదికి అధ్యక్షురాలుగా శ్రీమతి కైప శేషమ్మగారిని ఎన్నుకొన్నారు. కార్యదర్శినులుగా శ్రీమతులు పద్మావతమ్మ వెంకటరత్నమ్మ గార్లను ఎన్నుకొన్నారు.

'నాసిరకం బియ్యం'

వొంగోలు హెల్త్ఆఫీసరు చర్య

వొంగోలు, జనవరి 11: స్థానిక మునిసిపల్ హెల్త్ఆఫీసరుగారు పువ్వాడ కృష్ణస్వామికంపెనీ, పొట్టి వీరయ్య కంపెనీల నుంచి 88 బస్తాల పుష్పదుబియ్యమును తీసుకొని నాసిరకంగా ఉన్నదనీ, వాటిని 'దగ్ధం చేయవలెనని' సబ్ మేజస్ట్రేటుగారి కోర్టులో ఉత్తరువుల నివ్వవలసిందని కోరిరి. బియ్యం కోర్టులో దాఖలుచేసినవారు మేజిస్ట్రేటుగారు ఎదిరిపక్షంవారినను విన్న తరువాత సరుకును దగ్ధం చేయుడానికి ఉత్తరువులు ఇచ్చినారు. తరువాత సబ్ మేజస్ట్రేటుగారి ఉత్తరువులపై సబ్ కలెక్టరు ఎదుట అపీలు చేసికొనగా, మేజస్ట్రేటుగారి ఉత్తరువుల నవలు జరుపుట నిలుపుదల చేయవలసిందిగా ఉత్తరువులు చేసిరి.

రాష్ట్రవార్తలు

బెజవాడ, జనవరి 10: శ్రీ కాకాని వెంకటరత్నంగారికి జబ్బుగా యున్నందువల్ల ఫిబ్రవరి 2 వ తేదీ వారి పెరోలుగడువు పొడిగించిరి.

జనవరి 10 రాత్రి తణుకు తాలూకా పెట్టల వేమవరం గ్రామంలో బహిరంగసభ జరిగింది. ధాన్యం జస్టా పురికద్ద సంచితో నిమిత్తం లేకుండా 11 రూపాయలకు ధర నిర్ణయించవలసిందని ప్రభుత్వమును కోరుతూ సభవారు తీర్మానించిరి.

జనవరి 11 న సాయంత్రం ఏలూరు ప్రెస్ వర్కర్సు యూనియన్ సాధారణ సభ ఏ నరసింహులుగారి అధ్యక్షతన జరిగినది. ఇపుడున్న కాంగ్రెసంఘాలలోనే పనిచేయుటకు కాంగ్రెసువారిని ఆహ్వానిస్తూ తీర్మానించిరి. కేషన్ బియ్యము చాలా అధ్వాన్నముగా నున్నదనియు కేషనింగ్ జయప్రదము కావలియంటే మంచి రకము బియ్యం నివ్వవలెననిన్నీ తీర్మానించిరి.

కృష్ణాజిల్లా తెలగమహాజన విద్యాసంఘం వార్షికసభ జనవరి 9 న బందరులో జరిగినది. తెలుగువిద్యార్థులకు 1945 నుండి హాస్టలు కెట్టుటకు నిర్ణయించిరి.

జనవరి 2 నేడు లంగాణాను 11 నేటి పర్యంతము నూనీడు నేతోరామచంద్రరావుగారు ఏలూరు పట్టణములో బహిరంగసభలో శ్రీ పీరుగంటి నరసింహమూర్తిగారు దినదినమూ హిందూలమయాత్రానుభవములు భక్తియోగము మున్నగు విషయములను గురించి ఉపన్యసించిరి.

'రైతులకష్టాలనీడేర్చటం పనిగా పెట్టుకోండి'

రైతు సేవకులకు సరోజినీ సందేశం

బెజవాడ, జనవరి 14: శ్రీమతి సరోజినీనాయుడు కలకత్తా నుంచి మద్రాసు వెళుతున్న సందర్భంలో నిన్నరాత్రి బెజవాడ స్టేషనులో రైతుసంఘం, మహిళా సంఘం, కమ్యూనిస్టుపార్టీల తరఫున ఘనమైన స్వాగత మీయబడింది. స్త్రీలూ పురుషులూ ప్లాటుఫారమంతా క్రిక్కిరిసిపోయారు.

మహిళా సంఘం తరఫున సిటీ మహిళా సంఘాధ్యక్షురాలు డా॥ అచ్చమాంబగారు, కృష్ణాజిల్లా మహిళా సంఘాధ్యక్షురాలు శ్రీ కాట్రగడ్డ హనుమాయమ్మగారు, కార్యదర్శి శ్రీ వెల్లంకి అన్నపూర్ణమ్మగారు, శ్రీమానికొండ సూర్యావతిగారూ సరోజినీనాయుడుకు పూలమాలలు వేసి పండ్లు-ఫలాలు సమర్పించారు. రైతుసంఘం తరఫున శ్రీ కడియాల గోపాలరావుగారు, కాట్రగడ్డ రాజగోపాలరావుగారు, నండూరి ప్రసాదరావుగారు స్వాగతమిచ్చారు.

డా॥ అచ్చమాంబగారు కృష్ణాజిల్లాలో మహిళాసంఘాలు సాంఘిక విషయాలోనూ, చేతిపరిశ్రమలలోనూ కార్యపరిశ్రమ, తేనీటిగల పరిశ్రమ మొదలైన విషయాలలోనూ, స్త్రీ విద్యలోనూ, బి. ఎన్ రావు కమిటీ రిపోర్టు విషయంలోనూ చేసిన కృషిని వివరించారు.

నిరక్షరాస్యతను నిర్మూలించండి

మహిళాసంఘం చేస్తున్న కృషినీ, సాంఘిక సేవనూ అభినందిస్తూ సరోజినీనాయుడు గారిలా అన్నారు:

"మీరు మహిళాభ్యున్నతికై బాగా కృషిచేయండి. స్త్రీలలో నిరక్షరాస్యతను నిర్మూలించండి. హరిజనస్త్రీల అభివృద్ధికోసం బాగా కృషిచేయండి. అస్పృశ్యతను రూపుమాపండి. రాట్నపరిశ్రమ, కోళ్లపరిశ్రమ, తేనెటీగల పరిశ్రమ, అల్లికలు మొదలైనవాటిని గ్రామగ్రామాన ప్రవేశపెట్టండి. ముఖ్యంగా కాగితపు పరిశ్రమను ప్రతిచోటా ఏర్పాటుచేయండి. ముస్లిం స్త్రీలలో కూడ పనిచేయండి. ఈ కార్యక్రమాన్నంతనూ పట్టుదలతోనూ, ఓపికతోనూ నిర్వర్తించండి. సద్యఫలితం కలగకపోయినా, నిరుత్సాహపడకుండా ఓపికతో పనిచేస్తూనే ఉండండి. విజయం పొందుతారు."

కాంగ్రెసు పోటీసంఘాలను ప్రోత్సహించదు

తర్వాత ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం వారు స్వాగతమిస్తూ ఆంధ్రదేశంలో రైతుసంఘాలలోయెడ కొంతమంది కాంగ్రెస్ వారు లవలవబిస్తున్న దృష్టాన్ని: ఖండించారు. రైతుసంఘాల విషయంలో శ్రీమతి సరోజినీనాయుడు ఇలా చెప్పింది.

"మీరు బాగా పనిచేయండి. రైతుల కష్టాల నీడేర్చటం మీ ప్రధానాశయంగా పెట్టుకోండి. మా అభ్యాయి బెజవాడలో జరిగిన అఖిలభారత కిసాన్ మహాసభకు వచ్చాడు. మీరు చేస్తున్న పనిని చాల సంతోషించాడు. మీ సంఘాన్ని మాత్రం సాహుకార్లు చేతుల్లోకి పోనీయకండి" అంటూ, ప్రస్తుతం పనిచేస్తున్న రైతుసంఘాలకు పోటీగా కాంగ్రెసుపేరుతో కొత్తసంఘాలు స్థాపించబడుతున్న సంగతి తెలియపర్చగా ఆమె ఇలాఅంది. "కాంగ్రెసు ఎన్నడూ పోటీసంఘాలను ప్రోత్సహించదు. నాకు తెలిసినంతవరకూ కాంగ్రెసు ఎవ్వరినీ పోటీసంఘాలు పెట్టవలసిందిగా ఆదేశించలేదు. మీరు రైతుల శ్రేయస్సుకోసం బాగా కృషిచేయండి. కాంగ్రెసు ఆదేశాలను శిరసావహించండి. మీ సంఘాలను బలపర్చుకోండి. మిగతా వన్నీ ఏమీ చేయలేవు"

గాంధీగారి ఆశీర్వాదాలున్నాయంటూ రంగాగారు కిసాన్ కాంగ్రెసు స్థాపిస్తున్నట్లు సంగతి సరోజినీనాయుడుగారి దృష్టికి తేగా "మీరీపనియం గాంధీగారికి తెలియపర్చండి. వివరాలన్నీ వివేదిస్తా" రన్నారు.

మూడీసు హైస్కూలు విద్యార్థిసంఘం 26 వ వార్షికోత్సవం శ్రీ రాజారావేశ్వరాద్రి అప్పారావుబహదూర్ గారి అధ్యక్షతన జరిగినది. హైస్కూలు ఉపాధ్యాయులు పబ్బరాజు సుబ్బారావు పంతులుగారు ఉద్యోగము చాలించుకొన్నారు. వారికి సన్మానం జరిగినది. ఉపన్యాసకు రాజావారు విద్యార్థిసంఘపక్షమున కొత్త ఖద్దరు వస్త్రము లిచ్చి బహుమానకరించిరి.

ఉబ్బసము కడుపునొప్పి భరించలేక మచిలీపట్నంలో అప్పలస్వామిగట్ల గురమూర్తిగారనే పురోహితుడు 56 ఏళ్ళవయస్సు వారు జనవరి 12 వ తేదబాబిలో పడి మరణించిరి.

పదవల్లి శారదాలైబ్రరియములో మంచిలు అపహరించినాడనే నేరముపైన రిమాండులో ఉంచబడిన ప్రభు దాసును బామీనుపై విడిచిరి. కొంతసరంజామా అతడిఇంట్లో కొరకినవి.

ఆదివాని శుక్రవారం సంత

ఆదివాని, జనవరి 14: ఇక్కడ ప్రతి వారమునాడు సంత జరుగుచుంది. అదే విధంగా 12 వ తేదీన జరిగిన సంతకు వస్తువిక్రయాలకోసము అనేక గ్రామాలనుంచి బండ్లు బయలుదేరి వస్తూవున్నవి. మున్సిపల్ స్పెషల్ ఆఫీసరుగారనీ, ఉత్తరువుల ననుసరించి మున్సిపల్ అధికారులు పదలాది పోలీసు గబండ్లతో అటకాయించి మున్సిపల్ ఆఫీసు ఆవరణములోకి తోలుకొనిపోయినారు. ఈ బండ్లవారు మున్సిపాలిటీకి చెల్లించవలసిన అర్థరూపాయల బండ్లశీటు చెల్లించకపోవడమే యిందుకు కారణము. వర్తకప్రముఖులు ఈ సందర్భములో మున్సిపల్ స్పెషల్ ఆఫీసరుగారిని కలుసుకొని విధాల చెప్పినప్పటికిన్నీ ప్రయోజనము లేకపోయింది. అంతట కౌలన్ అండ్ గ్రాండ్‌సన్ బ్రోకర్ల సంఘమువారు పిల్లా కలెక్టరుగారికిన్నీ మున్సిపాలిటీ యిన్‌స్పెక్టరుగారికిన్నీ గవర్నమెంటు సెక్రటరీగారికిన్నీ తంతివార్తలద్వారా ఈ విషయాన్ని తెలియజేసినారు. సాయంత్రం అయిదుగంటలప్పుడు జరిగినదంతా తెలుసుకొని మున్సిపల్ స్పెషల్ ఆఫీసరుగారు బళ్లను విడుదల చేయించినారు.

ఓషధుల కంట్రోలరు నియామకం

బొంబాయి, జనవరి 11: మా ప్రత్యేక విలేఖరి బొంబాయి నుంచి యిలా వ్రాస్తున్నాడు:

భారతీయ ఓషధుల పరిశ్రమకు సంబంధించిన శాస్త్రీయ రసాయన శాస్త్రజ్ఞుడు శ్రీ యస్. ఆర్. శర్మగారిని ఓషధుల కంట్రోలరుగా ఇండియా ప్రభుత్వం నియమించింది.

ఓషధుల ధరల నిర్ణయసంఘం నిరుడు స్థాపితమైనప్పటినుంచి శ్రీ శర్మగారు దానికి సభ్యుడుగా నుండేరి. వారి కార్యాలయం బొంబాయిలో ఉండగలదు. ఓషధులలో దేశీయ, విదేశీయ సరకు బొంబాయి నుంచియే విశేషంగా యిపుడు సరఫరా అవుతుండటట్టి యిన్నాళ్లుగా ఇండియా ప్రభుత్వం పరిశ్రమలు, సివిలు సప్లయిల శాఖవారు నిర్వహిస్తూ ఉండిన ఓషధుల కంట్రోలుపని యికమీదట బొంబాయికి మార్చబడును.

ఆంధ్రవిజ్ఞాన సమితి

సంక్రాంతి ఉత్సవము

మదరాసులో ఆంధ్రవిజ్ఞానసమితివారు 13,14 వ తేదీలు సంక్రాంతి ఉత్సవములు శకుంతలాబిలాస్ బాగము 13 నెం. రెండవ బ్లస్సోర్డ్సు వీధిలోయందు జరిపిరి.

13 వ తేదీన శ్రీ నార్ల వెంకటేశ్వరరావుగారు అధ్యక్షతవహించిరి వారు రుపన్యసించుచు సస్యశ్యామలమైన ఆంధ్రదేశమునకు సంక్రాంతిపండుగకు సన్నిహితసంబంధమున్నదనియు, లేలుగువారికి అన్నిపండుగలన్నా యిది ముఖ్యమైనది. గనుకనే పెద్ద పండుగనియు వ్యవహరింతురని చెప్పిరి. తరువాత శ్రీ యస్. రామచంద్రరావుగారి మధుర వేణుగానము శ్రోతలకు ఆనందము కలిగించినది.

14 తేదీ కీ. శే. యాకల్లి సూర్యనారాయణగారి జ్ఞాపకార్థం ఏర్పాటుచేసిన దుష్యంతపాత్రిపోటీ జరిగింది. శ్రీ పి. రాజమన్నారుగారు, రావుసాహెబ్ టి. వి. నారాయణస్వామిగారు శ్రీ గూడవల్లి రామబ్రహ్మంగారు శ్రీ న్యాయపతి నారాయణమూర్తిగారు శ్రీ బజ్జీపల్లి లక్ష్మీకాంతకవిగారు పరీక్షాధికారులుగా నుండిరి.

ప్రథమంలో పరీక్షాధికారులను బహుమానమునుసంగిన శ్రీ రాజానూరపల్లి కృష్ణరావుగారిని సమితి కార్యదర్శులు పుష్పమాలాలంకృతులను చేశారు.

శ్రీ యాకల్లి సూర్యనారాయణరావుగారిని గూర్చి శ్రీ బజ్జీపల్లి లక్ష్మీకాంతం కవిగారు ప్రసంగించుచు నాట్యనాట్యాలవంటి కళలకు కోలుపోయినందు ఆంధ్రదేశం దురదృష్టదేశమనియు వారిజ్ఞాపకార్థం యిట్టి పోటీ ఏర్పాటుచేయుట ప్రశంసాపాత్రమనియు చెప్పిరి.

శ్రీ న్యాయపతినారాయణమూర్తిగారుమాట్లాడుచు ప్రేక్షకులకు శ్రీ మునులీలసంగారు శ్రీ యస్. వి. ఆర్. సాంబశివరావుగారు ద్వితీయులుగాను నిల్చిరని చెప్పిరి పోటీదారు లందరిలోను కడునిపుణతిగా నటించిన శ్రీ నార్లరమాదేవి అభినందించిరి.

శ్రీ టి. వి. నారాయణస్వామిగారు బహుమానములను వంచగిరి. ఈ సందర్భమున విజ్ఞానసమితివారు సంగీతవాద్యాలను ఒకదానిని శ్రీ నారాయణమూర్తిగారినే ప్రారంభింప కోరిరి.

పిమ్మట బహుమానములు అందుకొని ప్రోత్సాహాన్నొసగు నిమిత్తం శ్రీ రాజానూరపల్లి కృష్ణరావుగారికి నారాయణమూర్తిగారికి పరీక్షాధికారులకు సమితివారిపరమున శ్రీరామమూర్తిగారు అభినందనములతో సభ ముగిసినది.

నోటీసు

శ్రీకాకుళం డి॥ మున్సిఫు కోర్టులో

O. S. 2/32. E P. 67/44.

వాదిగారు:— కన్నెపల్లి సూర్యప్రకాశరావు భర్త.

ప్రతివాదులు:— కన్నెపల్లి లక్ష్మి నరసింహం వగైరాలు.

ఈసెంబరు డిక్రీప్రకారం వగైరా లకుగాను డిక్రీకి అయిదేళ్లుగానున్న కేలం పట్టి దాఖలా నరసన్నపేట సబు కోర్టు వారి యిజాకా ప్రియాగ్రహారంలోని 1 వృక్షాలు సంజ్ఞకలిగినటువంటి 18/-లు విస్తీర్ణంగల పట్టు 1 లాటుగానున్ను, యి 22/- లు విస్తీర్ణంగల పల్లం 2 లాటుగానున్ను, తే 19-2-1945 దీని యీ కోర్టు మెయిటు పగలు 11 గం॥ల మొదలు 5 గంటల వరకు వేలం కాబడును.

1 లాటు మెట్టుపు సర్కారు పాట రు 3600/-
1 లాటు పల్లంపు సర్కారు పాట రు 6600/

వేలం యిష్టిపూరు నకళ్లు కోర్టులో నాజరుగారివద్దనున్ను వాదిగారి ప్లీడరుగారి ఆఫీసులోనున్ను దొరకును. కావలసినవారు వేలంలో పాడుకోవచ్చును.

శ్రీకాకుళం, 30-12-44. } బుర్రా శంకరశాస్త్రి, వాదిగారి ప్లీడరు.

శ్రీశైల మహాక్షేత్రం శివరాత్రి మహోత్సవం

మైసూరు మహారాజగారు 6-1-45 నేదిన పెద్దచెరువునుండి శ్రీశైలముకు పాదచారియై వెళ్లి శ్రీ మల్లికార్జునస్వామివారిని దర్శించి శివరాత్రి వుత్సవమునకు కానిటికీ యేర్పాట్లు చేయబడుచున్నవి నీటి వసతి సమృద్ధిగా నున్నది. ఆహారపదార్థముల నమ్ముటకు సహకారసంఘమువారు దుకాణముల నంచెదరు యాత్రికుల సౌకర్యార్థమై షెడ్లు నిర్మింపబడుచున్నవి. యాత్రకు రాదలచిన భక్తులు సుఖముగ తేలుప ప్రార్థితులు.

పాణ్యం రామయ్య,
శ్రీశైల పరిపాలన సంఘాధ్యక్షుడు,
కోయిలకుంట్ల.

శ్రీ గణపతిస్ జ్వరహరి
పలితేశ్వరము సర్వ విధపుగల అన్ని జ్వరములను గ్యారంటీగా కుదుర్చును. వెల 1 బా॥ సీసా 1-కి రు.1/- పోస్టుఖర్చు రు. 0-10-0.
డాక్టరు పూట్ల పాపయ్య,
చేబ్రోలు, గుంటూరుజిల్లా, బ్రాంచి: చీరాల.

Diamond Ready Dyer Dyes fast and shining in Pink, Green, Red, Violet, Yellow, Blue, Lavender, Chocolate, Khaki, Salmon, Black colours. Any 11 cakes by V. P. of Rs. 2/- only.
DIAMOND SOAP CO., Kalyan
(G. I. P. Rly.)

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే రేట్లు హెచ్చింపు

బి-ఎన్-రైల్వే స్టేషనులనుండియున్ను వాటిమీదుగానున్ను ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే స్టేషనులకును వాటిమీదుగానున్ను, దిగువ తెలిపిన సామానుల రవాణాలకు, ప్రస్తుతము అమలులోనున్న స్పెషల్ రేట్లు, 1945 జనవరి 15-వ తేదీ నుండి హెచ్చింపబడును.

గోనెలు
యినుము, ఉక్కు డివిజనులు ఎ అండ్ బి
కాగితము

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే స్టేషనుల మధ్యను, ఎం అండ్ ఎస్. ఎం. రైల్వే స్టేషనుల నుండి యితర రైల్వేల స్టేషనులకును వాటిమీదుగా నున్ను దిగువ తెలిపిన సామానుల రవాణాకు ప్రస్తుతము అమలులోనున్న స్పెషల్ రేట్లు 1945 ఫిబ్రవరి 1-వ తేదీ మొదలు హెచ్చింపబడును.

గోనెలు
చర్మము, చర్మపు సామానులు
కాగితము

పూర్తి వివరములకై దిగువ సంతకముదారునికి వ్రాసి తెలిసికొనవచ్చును.

మద్రాసు, 12-1-1945. } టి. స్టీఫెన్‌సన్, చీఫ్ కమర్షియల్ మేనేజరు.

ధనవంతులు మొదలు బీదలు వరకు
మా పౌన్‌మార్కు—
పారిస్ వజ్రములనే
హెచ్చుగా కోరుచున్నారు!!!
T.S.తంగవేలుపిల్లై & G.K.సుందరరాజన్
షరాపు వ్యాపారము:
పెద్ద బజారు: తిరుచినాపల్లి:



స్థాపితము 1905
భావుటా మార్కు
తేయాకు
ఎమ్. హబీబ్ సేట్ రిసర్సు పి.టి.మద్రాసు

నూతనదార్ఢ్యము, ఆరోగ్యము ఏర్పడును
"మహాశక్తిదాత"యొక్క అద్భుతశక్తి.
కాంగ్రెసుయొక్క సిఫార్సులు.

"బాధపీడితులైనవారి కందరికి దీనిని సిఫార్సు చేయవలసినదిగా పాఠకులను కోరుచున్నాము." —కాంగ్రెస్ (దినపత్రిక), డెల్హీ.

షరా:—యీక్రింది వ్యాసమునుగురించిగాని లేక దానిలో ప్రకటించిన యోగ్యతాపత్రములయొక్క సత్యాసత్యముల గురించి గాని యెవరికైన సందేహమున్నయెడల వారు మహజహాన్‌పూర్‌లోని మా ప్రధానకార్యస్థానమునకువిచ్చేసి అన్నివిషయములలోను సందేహనివృత్తి జేసుకొనవలెను. (అడ్వర్‌టైజర్)

కొలదికాలముక్రిందట పండిట్ రాకూర్ దత్ శర్మ వైద్యభూషణునకు, భవాల్‌పూర్ నవాబుయొక్క మామగారగు ఖలీఫాసాయత్ మొహమ్మద్ ఖాన్‌గారికిని జరిగిన సంభాషణను "దేశ ఉపకారిక్," యిటీవల ప్రకటించినది. ఒక ముసలివొల్లవాడు క్వెట్టాలో కొండలయందు వసించు మహాత్మ రత్నగిరి కనకు ప్రసాదించిన ఔషధము పాదబాటున ఒకసారి పుచ్చుకొనెనియు, దానిఫలితంగా అతడు మూడు వివాహములు చేసుకొనెనియు ఖాన్‌గారు శర్మాజీతో చెప్పెనట. శర్మాజీ ఆ మహాత్ముని దర్శించి సదరు ఔషధముయొక్క ప్రక్రియను తెలుసుకొనగల్గెను. మేముకూడ యీ ఔషధమును ఆ ప్రక్రియ ప్రకారము తయారుచేసి, నిరాశజెందిన వేలకొలది వ్యాధిగ్రస్థులకు వాడితిమి దానిని వాడినవారు తమకు రెండుదినములలోపే బలమును, ఆరోగ్యము చేకూడగల తెలియపర్చిరి ఇంద్రియస్థంభనము, నపుంసకత్వము, బలహీనము, ఆకలి లేకపోవుట, ఉబ్బసము, దగ్గు, కంటిపొర, రొమ్ముపడిశము, లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులు, అతిమూత్రము వగైరాలున్నూ, స్త్రీల ల్యుకోరియా వ్యాధికిన్ని రామబాణంవలె పనిచేయును.

పి. ఆర్. జే. యస్. ఏ ఎం. ఐ. యస్ యి., సూపరింటెండెంటు, పెరియార్ డాంజాక్‌విల్లా(మద్రాసు)మహాశక్తిదాత వాడుటవల్ల నాటుమందులలో తనకుగల అపనమ్మకము పోయినదని, తూకము 12 పౌ॥ల హెచ్చైనదనియు తెలిపిరి. రంగూన్‌లోని కే. కే. దత్తగారికి చిరకాలముగానున్న మూలవ్యాధి పోయెను. భోపాల్, రాబర్, బాల్కంగ్, యీ ఔషధము మరణించుచున్న యొకని ప్రాణమును కాపాడెనని తెలిపికీ బరేలియందలి ఆర్. యస్. గారికి అతిమూత్రవ్యాధి నిమ్మళించెను. ఆస్ట్రికాలోని ఆర్. యస్. సంచన్ గారు ప్రపంచమునకీనితో సమానమైన ఔషధములేదు వాడుచుచ్చిరి.

పైవారుగాక, కాశ్మీర్ మహారాజగారు కే. వి. సి. హెచ్. కుషిమహమ్మద్, రాజాబహదూర్ ఆఫ్ కాలింపాంగ్ ట్రస్ట్, మిగతవారు మహాశక్తిదాతను వేనోళ్ళపొగడియున్నారు. దాని ప్రక్రియ మా పేరుతో ఇండియా గవర్నమెంటువద్ద రిజిస్టరుకాబడియున్నది.

తయారుచేయు విధము:-20 తులా॥ స్వచ్ఛమైన ఉక్కుపొడి, 1 తులా॥ స్వచ్ఛమైన తెల్ల నాగి, 1½ మామ భీమసేని కర్పూరము ఘృతకుమారి రసంలో కల్పి నూరి కనేర్ల పిందెలతో పుటము వేయవలెను. దానిని ఒకతులం హరితాళ పర్కి, 1½ మామ భీమసేని కర్పూరముతో కల్పి నూరి మరల పైవలెనే పుటము వేయవలెను. మూడవసారి ఒకతులము శుద్ధిచేసిన పాదరసము, 1½ భీమసేని కర్పూరము, మామచెట్టి నూరి నాల్గవసారి ఒకతులా॥ స్వచ్ఛమైన గంధకామ్లసారం, 1½ కపూర్ భీమసేని, మామచెట్టి పుటమువేయవలెను. మరల పైనాల్గువిధములు తిరిగి నాల్గేసార్లు చేయవలెను. అనగా మందును మొత్తము 16 సార్లు పుటము పెట్టవలెను. దానిని ఎండబెట్టి, సరికి సరి "ఇంద్రబాధు" చేర్చి, ఒక ఇనుప పెనము మీద కాల్చి, "ఇంద్రబాధు" మసిని తీసివేసి, మందును మెత్తగానూరి, తర్వాత ఒకకుండలో పెట్టి భూమిలో లోతుగాపాతి పెట్టి నాల్గు మాసము లుంచినపిమ్మట తీసి ఉదయం ½ రతి, సాయంత్రం ½ రతి వొప్పున ఔషధమును రోగమునకు తగిన రీతిగా 40 దినములు సేవింపవలెను. ఇతర వివరములు తెలిసికొనగోరువారు రు 0-1-6 పోస్టు బిళ్లలు పంపుము. 80 మోతాదులు (40 రోజులకు) రు 6-14-0 (ప్యాకింగు పోస్టేజి చేర్చి). విశేషములుండి తెప్పించుకొనువారు అడ్డరుతోపాటు 12 పిల్లింగులు మనియార్డరు ద్వారా గాని, లేక పోస్టల్ అర్డరు ద్వారాగాని పంపవలెను.

Thd Manager,
Shyam Chakra Karyalaya (Regd).
No. 407, Cawnpore (U. P.)
H O. Shahjahanpur.

Our Agents:—
1. Mr. Raghubir Sing

దుర్గాబ్రాండ్ పెయింట్లు

గొప్పరకము ప్రత్యేక నాణ్యతనముగల

పెయింట్లు - వార్నిషులు

ధరల జాబితాకు దిగువ తెలిపిన మాన్యు ఫాక్చరర్లకు వ్రాసి పంపించుకొనుడు.

కనకాంబా పెయింట్సు అండ్ వార్నిషెస్,
బెజవాడ.

ప్రొప్రయిటర్:--సి. వి. రెడ్డి, బి. ఏ.



డబ్బుతో కొనగలిగిన శ్రేష్ఠమయిన సిగరెట్లు బాగా పదును చేసిన నాణ్యమైన వర్జినియా పొగాకుతో చేయబడినవి.

10 సిగరెట్లు 4 అణాలు
50 సిగరెట్లు రు. 1-4
స్థానికముగా గాని, రాష్ట్రీయముగా గాని పన్నుపున్నచోట అధికము.

W. D. & H. O. WILLS. BRISTOL & LONDON.

NC/17

K B POST BOX No 185 MADRAS

కరీం బీడీలు

త్రాగువారికి నోటీసు

బీడీలు త్రాగువారికి తెలియజేయునదేమనగా, ది 1-1-1945 నుంచి మేము "కొత్తరకపు కె. బి." (New Model K. B.") బీడీలు తయారుచేయుచున్నాము. ఈ బీడీలు కానీకి 8 చొప్పున అమ్మబడును. అసలు కె. బి. బీడీలును వర్తకులవద్ద స్టాకు చేయబడియున్నవి. ఇవి కానీకి రెండు మాత్రమే అమ్మబడును. కాబట్టి పాతబీడీలు కానీకి రెండు చొప్పునను, క్రొత్తబీడీలు కానీకి మూడు చొప్పునను అమ్మబడును.

కొత్తవాటికిని పాతవాటికిని శేషము నుత్తి యుటకు బీడీలు త్రాగువారు వాటి పైజులను నుత్తి పిగో రెదము.

GOOD SHINING! TEL STARLO BEST QUALITY!! ESTD. 1923 CHEAPRATES!!!

INDIAN STARLO DIAMONDS REGD

SIZE		
½, ¾, ⅞, 1	100 Rs.	25
2½, 3, 4, 5	" "	17
6, 7, 8, 9 & 10	" "	15
11 To 20	" "	14

APPLY To S. J. SUBRAMANIA CHETTY JEWELLER TRICHINOPOLY
ORDER WILL BE SENT ACCORDING To MARKET FLUCTUATIONS

యువర్జీ మల్స్
వజ్రములు

313, ఎస్ప్లనేడ్, మదరాసు.

"నూలు సప్లయి ఏమాత్రం సరిపోదు"

జమ్మలమడుగు చేనేతపనివారి ఇబ్బందులు

జమ్మలమడుగు, జనవరి 13: "జమ్మలమడుగు చేనేతకేంద్రం" స్పెషల్ ఆఫీసరు శ్రీ రామాచారి అధ్యక్షతక్రింద నూలు పంపిణీ కమిటీ ఒకటి ఇక్కడ సమావేశమైనది. ఒక్కొక మగ్గానికి రెండున్నర పౌనుల 40 నెంబరు నూలు సప్లయి చేయడానికి ఈ సమావేశంలో నిర్ణయించారు. మొత్తం 27 బేళ్ల నూలుమాత్రం సప్లయి అయినట్లు తెలుస్తున్నది. ఇది ఏమాత్రం చాలదు. ఒక్కొక మగ్గానికి 30 పౌనుల నూలు కావలసి వుంటుంది; రెండున్నర పౌనులు ఇచ్చేటట్లయితే మగ్గానికి నెలకు మూడురోజులు మాత్రమే పనివుంటుందని తెలుస్తున్నది నెలరోజులు మగ్గాలన్ని పనిచేయాలంటే, జమ్మలమడుగు కేంద్రానికి 300 బేళ్లు సప్లయి అయితేగాని చాలదు.

దేవాలయ ధర్మకర్తృత్వవిషయమై తగాదా

జమ్మలమడుగు కన్యకాపరమేశ్వరీ దేవాలయ ధర్మకర్తృత్వ విషయంలో ఏర్పడిన తగాదానుగురించి హిందూ దేవాదాయ ధర్మాదాయ బోర్డువారు, మున్సిఫ్ కోర్టువారు విచారణ జరుపుతున్నారు. కర్నాటి వెంకటసుబ్బయ్యశెట్టిగారు ఈ ఆలయానికి ధర్మకర్తగా వున్నారు. ఇటీవల జరిగిన వైశ్యుల సభలో వారిస్థానే భూపాళం వెంకటసుబ్బయ్యశెట్టిగారిని మెజార్టీ సభ్యులు ధర్మకర్తగా ఎన్నుకున్నారు. ఈ దేవాలయం ధర్మకర్త పదవి తమకు వంశపారంపర్యాధికారమైనదని కర్నాటి వెంకటసుబ్బయ్యగారి వాదన ఇలా వాదిస్తూ వీరు ఆస్థానాన్ని కొత్తధర్మకర్తకు అప్పగించడానికి నిరాకరిస్తున్నారు. తనను వంశపారంపర్య ధర్మకర్తగా పరిగణించవలసిందని వీరు దరఖాస్తు పెట్టుకొన్నారు. అర్జీని ఫిబ్రవరి నుండటి నాటికలో దేవాదాయధర్మాదాయ బోర్డువారు విచారిస్తారు.

చిన్నసెట్టిపల్లికి వ్యూనిటివ్ పోలీసులు

పొద్దుటూరు తాలూకా చిన్నసెట్టిపల్లిలో అల్లరులు కొట్లాటలు ఎక్కువైనందున ప్రభుత్వంవారు ఆ గ్రామంలో మూడు సంవత్సరాలపాటు వుండడానికి వ్యూనిటివ్ పోలీసులను నియమించారని తెలుస్తున్నది. ఈనెల 15-వ తేదీనుంచి ఈ పోలీసులు అక్కడ మకాం వేస్తారు. 20 మంది పోలీసులు, ఇద్దరు హెడ్ కన్‌స్టేబుల్స్, ఒక సబ్ ఇన్‌స్పెక్టరు వుంటారు. వీరి జీతాలకిగాను సంవత్సరానికి 9 వేల రూపాయలు అవుతవి. ఈ ఖర్చు ప్రజలే భరించవలసి వుంటుంది.

నిజాంరాష్ట్రాంధ్రనాయకుల గ్రంథాలయ యాత్ర

పడమటిలంక జనవరి 13: ఆంధ్రదేశ గ్రంథాలయసంఘ కార్యదర్శి యిలా వ్రాస్తున్నాడు:

నిజాంరాష్ట్రాంధ్రనాయకులు వెనక 1944 ఆగస్టు నెలాఖరులో గావించినతీర్మానం అనుసరించి జనవరి 21 వ తేదీ నుంచి ఫిబ్రవరి 7 వ తేదీ వరకు ఆంధ్రదేశాన గ్రంథాలయాలను దర్శించే నిమిత్తం సంచారం చేస్తారు. ఆంధ్రోద్యమాభిమానులు గ్రంథాలయోద్యమాభిమానులు వీరి యాత్ర జయప్రదముగ ముగియునట్లు తోడ్పడ ప్రార్థన.

డా॥ సర్ విజయరాగారి అస్వస్థత

తెనాలి, జనవరి 14: ఆంధ్ర ఆయుర్వేదవైద్యమండలి ప్రధానకార్యదర్శి. డా॥ పసుపులేటి కృష్ణమూర్తిగారు ఇట్లు వ్రాయుచున్నారు:

డా॥ సర్ విజయరాగారు ప్రస్తుతము వున్న అస్వస్థతనుండి త్వరలో ఆరోగ్యమును పొందులాగున ఆంధ్రదేశమందంతటనూ సభలు; ప్రార్థనలు జరుపవలసిన దిగా ఆంధ్రులను, ఆంధ్రమహాజనులను కోరుచున్నాము.

మదరాసు రేడియో

జనవరి 18 గురువారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30, మ॥ 2-10 టి. వి. వీరరాఘవదాస్ (వీణెలు) మ॥ 1-0; సా॥ 5-30; యస్. సురభి. మ॥ 2-30 ప్రయోగ నరసింహశాస్త్రి. మ॥ 3-0 హైస్కూలు పిల్లలకై తెలుగులో ప్రసారం. సా॥ 6-50; రా॥ 10-0 పట్టమంగలం పి. ఈశ్వరయ్యరు (వీణ) సా॥ 7-15; రా॥ 8-30 సుందరితంపి.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5 తెలుగులో వార్తలు. సా॥ 7-0 శత్రుప్రచార పరిశీలన (శ్రీ పి. ఆర్. రామచంద్రరావు) 7-15 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

* * *

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0 యం. కే. రమకాంబాళ్ (వీణ) సా॥ 6-0 టి. వేణుగోపాల్. రా॥ 8-15 గడుడ గర్నాటకం హరికథ. రా॥ 10-0 రికార్డులు.

పాకిస్థాన్ ద్వారా భారత దేశానికి స్వాతంత్ర్యం

లిఖితు అలీఖాన్‌గారికి కార్పొరేషను సన్మానం

మదరాసు, జనవరి 16: ముస్లిం లీగు ప్రధాన కార్యదర్శి యగు నవాబు జడా లికతు అలీఖానుగారికి మదరాసు కార్పొరేషనువారు నిన్న సన్మానపత్రం మొసంగిరి. సభా మందిరమంతయు అలంకరించబడెను. మేయరు రాధాకృష్ణపిళ్లై, కమిషనరు, హమీదు ఖాను మున్నగువారు వారికి స్వాగత మొసంగి, ఫోటో తీసినపిమ్మట, కార్పొరేషను సంఘసభ్యులును ఉద్యోగులును వారికి ఎరకపరుచబడిరి. మేయరు సన్మానపత్రం చదివినపిమ్మట లిఖితుల్లిఖాను గారు కృతజ్ఞత తెల్పుచు యిట్లనిరి.

యుద్ధ పరిస్థితులలోగూడ మీరు ప్రాథమిక విద్యాభివృద్ధి విషయమున ఎట్టి లోపం చేయక, నగరాభివృద్ధికి పాటుబడుట ఎంతయు సంతోషము. మన దేశం స్వాతంత్ర్యం పొందజాలకుండుట మనదు దృష్టము. మనవారు అందరికి న్యాయంగా నుండే ఒడంబడిక కుదుర్చుకోలేకుండుట మరీ దురదృష్టము ఒండొరుల అభిప్రాయములను తెలుసుకొని స్నేహభావంతో ఎవరి హక్కులు వారికొసంగ నంగీకరించినచో ఐకమత్యం చేకూరగలదు. పాకిస్థానచే శీఘ్ర స్వాతంత్ర్యసాధన మార్గము. ముస్లిములు హిందువులుగూడ స్వాతంత్ర్యం బడయవలెననియే మేము కోరుచున్నాము. పాకిస్థాను ఏర్పడితేనే గాని హిందూస్థాను (అనగా అఖిల భారతదేశం) స్వాతంత్ర్యం బడయజాలదు. ముస్లిములక్కు తక్కువ సంఖ్యగానున్న ఇతర సంఘాలవారికిగూడ వారి హక్కులు సంగవలెను. రెండేండ్ల క్రిందటికన్న యిప్పుడు పరిస్థితులు యెక్కువ అనుకూలంగా నున్నాయి కనుక ఒడంబడిక కుదిరి స్వాతంత్ర్యం త్వరలోనే చేకూరగలదని ఆశించుచున్నాము. భారతదేశం మనదిగా స్వాతంత్ర్యం బడయకతప్పదు. స్వార్థరహితంగా అన్ని జాతుల స్వాతంత్ర్యం కొరకు మనం పాటుబడ్డామా దైవము మనకు శక్తి ప్రసాదించుగాక."

13 వ ఆంధ్రనాటకకళాపరిషత్సమావేశము మూర్చినెలలో గుడివాడలో జరుగనున్నవి సందర్భమున జనవరి 12 తేదీన గుడివాడ తాలూకా ప్రముఖులు గుడివాడలో సభ కేసి 500 మందితో ఆహ్వానసంఘము ఏర్పరచవలెనని నిశ్చయించారు.

మదరాసు ధరలు

మదరాసు, జనవరి 16:

వేరుశెనగ: (531 పౌ॥ దా॥ 1-కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం మెషిన్‌పప్పు దిగి ఆపీసువెం 65-0-0 66-0-0 వేరుశెనగ మానె (ఇంగ్లీషు కాంది 500 పౌను గంది) 1-కి చెక్కురకం 170-0-0 ఎక్సుపెల్లర్ (సేల్స్‌టాక్సు లేనట్లు) 175-0-0 పెంకాయ మానె 38 పౌనుగం దబ్బా 1-కి స్టాకులేదు. కొల్హాపూరాయలు (సేలోనురకం) 1100-కి 130-0-0. 150-0-0: రెండోరకం కొరడాచేరి 95-0-0 105-0-0: ఆముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాంది 500 పౌనులగంది 202-0-0. దత్తెర: కాన్పూరు 51-0-9 51-11-0.

బంగారు, వెండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు నవరను 1-కి (టిల్లరదర) 51-0-0 పెట్టా బంగారు తులం 74-4-0. వీసువెండి తులము 100-కి (రెడి) 130-0-0 తులం వెండి 1-కి 1-5-6. సేల్స్‌టాక్సు ప్రత్యేకం.

తోహపు మార్కెటు: ఇనుము కమ్మిపీలలు 5" రు. 0-6 6 టు 0-7-0 2" నుండి 3" పౌను 1 కి 0-6-6 టు 0-7-0 3" నుండి 6" పౌను 0-6-6 టు 0-7-0 ఇనుము కొయ్యమర పీలలు షిరింగు 1 కి 1-0-0 టు చేతిపంపులు నెం. 2 స్టాకులేదు ఇంగ్లీషుచేతిపంపులు ఇండియను రకము 25-0-0: గొట్టనూతుల పంపులు 1¼" 1½" 8 నుండి 12-0-0 కూలాయిల ఇత్తడి మూతలు ½" 2-0-0 కూలాయిల ఇత్తడిమూతలు ¾" 2-8-0 యం. యస్. ఉక్కు చదరపు పట్టెలు 16-12-0 17-0-0 ఎం. ఎస్. రౌండు రేకులు రు. ¾" 22-8-0 ¾" నుండి 20-0-0 ½" రు. 17-8-0 గాల్వనైజుషీట్లు 26 బి. డబ్ల్యు జి. 24-8-0 24 బి. డబ్ల్యు. జి. 23-8-0 22 బి. డబ్ల్యు. జి. 23-8-0 మరాము తిగెలు 16 నుండి 20 వరకు బి. డబ్ల్యు. జి. 150-0-0 200-0-0 1 పౌను. యం. యస్. అర్ధ గడియములు మరలు 1 పౌ ¾" 1-0-0. ½" పైగ 0-8-0 0-12-0: ఇత్తడి. గుండ్రనివి కడ్డీలు ¾" నుండి ¾" 2-8-0 యస్. బి. ¼" పైగా 2-8-0.

లండన్ వెండి మార్కెటు

లండన్, జనవరి 15.

వెండి వ్యాపారం మందంగా నుంటూ అతి స్వల్ప వ్యాపారం జరిగెను.

	నిన్నటి ధర	నేటి ధర
హాజరు	25½	25⅛
వాయిదా	25½	25⅛

బంగారు

సున్నితమైన బంగారుకడ్డీలు బౌన్సు 1-కి

హాజరు	పౌ. 8-8-0	పౌ 8-8-0

లండన్ వేరుశెనగ మార్కెటు

లండన్, జనవరి 15:

	నిన్నటిధర	నేటి ధర
వేరుశెనగలు రొడోడాండల్ పప్పు - ఇండియా తూర్పుకోస్తా నరుపు టన్ను 1 కి నామమం	పౌ. 31-10-0	పౌ. 31-10-0
డిటో పశ్చిమకోస్తా నరుకు టన్ను 1 కి నామమం	పౌ. 31-10-0	పౌ. 31-10-0

ఇండియన్ బ్యాంకు, లిమిటెడ్.

హెడ్ ఆఫీసులోన, బ్యాంకు బ్రాంచీలలోను యిప్పుడు రు 10,000 లు అంతకు మించిన మొత్తములకు సీజన్ డిపాజిట్లు 3 మొదలు 6 మాసములవరకు దీనపై తెలిపిన కడ్డీ రేటు ప్రకారము తీసికొనబడును.

3 నెలలు	...	2¼% సంవత్సరానికు
4 & 5 నెలలు	...	2½% "
6 నెలలు	...	2¾% "

1945 సెప్టెంబరు 30-వ తేదీకి మించి యే డిపాజిటుగూడ నిలవ యుంచగూడదు.

ఎన్. గోపాలయ్యరు,
కార్యదర్శి.

IBN/102

తాల్వార్ 'T' కస్తూరి

వైద్యులు, హకీముల అసోసియేషన్ ప్రెసిడెంటు ఒకసారివాడి 'T' కస్తూరి, మార్కెటులోవున్న అన్ని రకాల కస్తూరికంటె శ్రేష్ఠమైనదని కనుగొనియున్నారు.

K. L. TALWAR & BROS., Ludhiana.

ఉచితము

1945 డయరీ క్యాలెండరు, మా మెట్రో న్యూగోల్డు ఆభరణములను వ్యాప్తిపరచుటకుగాను, 1945 సంవత్సరానికు డయరీ క్యాలెండరు ఉచితముగా నిచ్చుటకు నిశ్చయించినాము. నేడే ఆభరణముల కొంటిల్సుకు డయరీ క్యాలెండర్లకు వ్రాయుడు

Crystal Commercial Co.,
K. C. Amritsar.

మనసారవందిని

కళలు, అంటు, గనేరియాకు వజ్రాయుధం - అనుపాన చందిని సహా రూ 2—8—0.

ఎ. ఏ. అండ్ బ్రో., పెరిదేపి, నెల్లూరుజిల్లా





వాడు "ముటికివలని అపాయము" నుండి కాపాడబడుటకు నీవు కృతజ్ఞత కలిగివుండవూ

ఏదైనను ఒక జంతువులో ముద్దులాడకుండా పూరుకోడు. బాలునికి జంతువులంటే మిక్కిలి యిష్టము. తనయొక్క ప్రియమైన జంతువు దుమ్ములో పొర్లాడుచున్నను అతని ప్రేమ తగ్గదు లైఫ్‌బాయ్ అలవాటు యుండుట నిజముగా దీవన యగుచున్నది. లేని యెడల అతడు యెటు పడి ముటికితో నిండివుండే వాడో.

ముటికి వలని అపాయమునుండి లైఫ్‌బాయ్ కాపాడక పోయిన యెడల రక్షణల విచారమునకు అంతు వుండేది కాదు. ముటికిలో అపాయకరమైన క్రిమికీటకము లున్నవనియు, అవి బిడ్డలకు జబ్బు గలుగజేసి రోగమును వ్యాపింప జేయుననియు మనకందరకిని తెలియును. కాని బిడ్డలను అనదినము లైఫ్‌బాయ్‌తో స్నానము జేయించిన వ్యాధుల బయటకు కారణము లేదు లైఫ్‌బాయ్ ఒక విషక్రిమినాశన సబ్బు. ఇది ఆరోగ్యమును కాపాడగల మూలవస్తువును గలిగి యుండుటచే లోకప్రఖ్యాతి పొందినది. హిందూదేశములో యిటువంటి రక్షణశక్తియే యితర సబ్బునందునులేదు.



ఇప్పుడు మైనపు కాగితంలో వచ్చుచున్నది

లైఫ్‌బాయ్
మంచి సబ్బుల్లోకి ఉత్తమమైనది
ఇది మంచి అలవాటు

49-169 TL LEVER BROTHERS (INDIA) LIMITED

శృంగారమైన కేశరాశి - - -

అందరు ఆశించే ఆనందర్యమును మీరుకూడా పొందగలరు. టాంకో వారికేశతైలమును మరియు షాంపూను క్రమము తప్పకుండ వాడు అభ్యాసమును చేయుడు.

A TATA PRODUCT

టాంకో సేల్సు డిపార్టుమెంటు, మదరాసు - సికింద్రాబాదు.

Kirloskar సెంట్రిఫ్యూగల్ పంపులు

శ్రేష్ఠమైన సామానులతో ఆధునికమగు యింజనీరింగ్, డిజైను ప్రకారము తయారు చేయబడినది.

- సైడ్ సక్షన్ పంపులు
- హారిజంటల్ స్ప్లిట్ కేసు (సింగిల్ మరియు టు స్టేజిపంపులు)
- కుళ్ళినముఅడ్డపడనిపంపులు



కెపాసిటి 10 జి. పి. ఎం. నుండి 2000 జి. పి. ఎం. వరకు

కీర్ సోల్యూషన్‌కు, నేతమిల్లులలో యితరపనులకు కావలసిన అన్ని ప్రత్యేకమగు క్యాస్టు ఐరన్ పంపులను తయారుచేయుదుము.

KIRLOSKAR BROTHERS, LTD., KIRLOSKARVADI.

కిర్లాస్కర్ బ్రదర్సు లిమిటెడ్., కిర్లాస్కర్ వాడి.

Edited, Printed & Published by S.SambhuPrasad at the Andhra Patrika Press, 7 Thambu Chetty St., Madras